

అనుదినం.. జనస్వరం
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నిజామాబాద్
08 పేజీలు | బుధవారం 22 నవంబర్ 2023 | www.navatelangana.com

కర్నాటక హామీలపై చర్చకు సిద్ధమా?

- కర్నాటక ఎమ్మెల్యే ప్రదీప్‌ఈశ్వర్, బాల్కొండ అభ్యర్థి సునీల్‌రెడ్డి సవాల్



4లో...

బీడీ కార్మికుల సమస్యలు పరిష్కరిస్తామని

మ్యానిఫెస్టోలో చేర్చాలి

- కోట్పా బిల్లును రద్దు చేయాలి
- ఐఎఫ్‌టీయూ ఆధ్వర్యంలో సదస్సు



3లో...

అమ్మా, అక్కా తమ్ముడు



ఆర్మూర్‌లో వినయ్‌రెడ్డి భార్య..



బాల్కొండలో సునీల్‌రెడ్డి భార్య ప్రచారం

పోలింగ్ తేదీ గడువు సమీపిస్తున్న కొద్దీ అభ్యర్థులు ప్రచారాన్ని ముమ్మరం చేస్తున్నారు. నియోజకవర్గాల్లోని మండలాల వారీగా ప్రతి గ్రామం చుట్టి వస్తున్నారు. అయితే పతులకు తోడుగా సతులు సైతం ప్రచారంలో పాల్గొంటున్నారు. అభ్యర్థులు ఓ వైపు వారి భార్యలు మరోవైపు ప్రచారం చేస్తున్నారు. అమ్మ, అక్క, అన్నా, తమ్ముడు అంటూ ఓటర్లను కలుస్తూ.. ఓటు వేసి తమ వారిని గెలిపించాలని అభ్యర్తిస్తున్నారు. ఉదయం మొదలు రాత్రి వరకు ప్రచారంలో పాల్గొంటుండటం గమనార్హం. పలు చోట్ల కుటుంబీకులు సైతం ప్రచార కార్యక్రమాల్లో పాల్గొంటున్నారు.

-నవతెలంగాణ, నిజామాబాద్ డెస్క్

ఉమ్మడి జిల్లాలో మొత్తం 9 నియోజకవర్గాలకు గాను మొత్తం 20,38,764 మంది ఓటర్లు ఉన్నారు. వీరిలో 10,64,518 మంది మహిళా ఓటర్లుండగా, పురుషుల ఓట్లు 9,74,150 ఉన్నాయి. 96 మంది ఇతరులున్నారు. పురుషుల ఓట్ల కంటే మహిళల ఓట్లు ఎక్కువగా ఉండటంతో వారి ఓట్లను పొందేందుకు అభ్యర్థులు తమ భార్యలను ప్రచారంలోకి దించుతున్నారు. అభ్యర్థులు ఓ వైపు, తమ భార్యలను మరోవైపు ప్రచారం లోకి తీసుకెళ్తూ నియోజకవర్గాన్ని చుట్టి వస్తున్నారు. వీరితో పాటు కుటుంబీకులు సైతం ప్రచారంలో

మిగతా 2లో...



- పతుల కోసం సతుల ప్రచారం
- తోడుగా వస్తున్న కుటుంబీకులు
- మహిళా ఓట్లే లక్ష్యంగా ప్రచార ప్రణాళికలు
- సమీపిస్తున్న పోలింగ్ తేదీ..

అనుమానాలకు,

అపోహలకు తావివ్వొద్దు

- పారదర్శకంగా ఎన్నికల ప్రక్రియ చేపట్టాలి
- అధికారులతో రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్



వీడియో కాన్ఫరెన్స్‌లో మాట్లాడుతున్న కలెక్టర్

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ/కామారెడ్డి

ఎలాంటి అనుమానాలకు తావులేకుండా ఎన్నికల ప్రక్రియను పూర్తి పారదర్శకంగా నిర్వహించాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్ సూచించారు. రాష్ట్ర శాసనసభ -2023 ఎన్నికలను పురస్కరించుకుని మంగళవారం సాయంత్రం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్లు, ఆయా నియోజకవర్గాల రిటర్నింగ్ అధికారులతో సీఈఓ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష జరిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఎన్నికల నిర్వహణతో ముడిపడిన వివిధ అంశాలకు సంబంధించిన నివేదికలను అందించడంలో తాత్సారం చేయకుండా సకాలంలో పంపించాలని హితవు పలికారు. ఎనభై ఏళ్ళు పైబడిన వద్దులు, 40 శాతానికి పైగా వైకల్యం కలిగిన దివ్యంగులకు వారివారి ఇళ్ల వద్ద నుండే ఓటు హక్కు వినియోగించుకునేందుకు వీలుగా చేపట్టిన ఏర్పాట్ల గురించి ఆయా జిల్లాల ఎన్నికల అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. అలాగే, ఎన్నికల సిబ్బంది పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు హక్కు వినియోగించుకునేందుకు గాను రిటర్నింగ్ అధికారుల

మిగతా 2లో...

పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ పూర్తి

నవతెలంగాణ-నిజామాబాద్‌సిటీ

నిజామాబాద్ రూరల్ శాసనసభ నియోజకవర్గ పరిధిలోని ఎన్నికల విధుల్లో పాల్గొంటున్న 180 మంది ఉద్యోగులు పోస్టల్ బ్యాలెట్ ద్వారా మంగళవారం తమ ఓటు హక్కును వినియోగించుకున్నారని రిటర్నింగ్ అధికారి, నిజామాబాద్ ఆర్డీవో రాజేంద్ర కుమార్ తెలిపారు. పోలింగ్ నిర్వహణ విధులపై అవగాహన కల్పించేందుకు జిల్లా పరిధిలోని నిజామాబాద్ అర్బన్, నిజామాబాద్ రూరల్, ఆర్మూర్, బాల్కొండ, బోధన్, బాన్సువాడ అసెంబ్లీ నియోజకవర్గాలకు రాండమైజేషన్ ద్వారా కేటాయించ బడిన రూరల్ సెగ్మెంట్ సిబ్బందికి మంగళవారం రెండవ విడత శిక్షణ తరగతులు నిర్వహించినట్టు తెలిపారు. ఈ సందర్భంగా శిక్షణ కేంద్రాల వద్ద ఏర్పాటు చేసిన ఫెసిలిటేషన్ సెంటర్ల సహాయంతో ఉద్యోగులు పోస్టల్ బ్యాలెట్ సదుపాయాన్ని వినియో గించుకున్నారని రిటర్నింగ్ అధికారి వివరించారు. బుధవారం సైతం శిక్షణ తరగతులు కొనసాగుతాయని, ఎన్నికల విధుల్లో నియమితులైన సిబ్బంది అందరూ పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు హక్కును వినియోగించుకోవాలని సూచించారు.

ప్యాకేజీలకు ప్యాక్



- రోజుకో పార్టీ మారుతున్న నేతలు
- ప్యాకేజీ ఉచ్చులో రాజకీయ నాయకులు

నవతెలంగాణ-ముప్కాల్

నమ్మిన సిద్ధాంతాలు ఒకవైపు, రాజకీయ విలువలు మరోవైపు ఇలా ఆత్మాభిమానంతో కూడుకున్న దృక్పథంను ప్రస్తుతం రాజకీయ నాయకులు వదిలేస్తున్నారు. వారి స్వలాభం, అధికారం, డబ్బులే పరమావధిగా పార్టీలు మారుస్తూ తమ వ్యక్తిగత విలువలను సైతం దిగజార్చుకుంటున్నారు. వారికున్న నైతిక బాధ్యతలను పక్కన పెడుతూ రోజుకో పార్టీ మారుస్తున్నారు. 2023-సార్వత్రిక ఎన్నికల సమయంలో ప్రస్తుతం నిజామాబాద్ జిల్లావ్యా ప్తంగా దాదాపు వేలాదిగా పార్టీలు మారారు.

4లో...

పుట్టినరోజు ఉందని స్కూల్‌కు సెలవు

• యాజమాన్యం తీరుపై తల్లిదండ్రుల ఆగ్రహం

నవతెలంగాణ-సదాశివనగర్

ఓ ప్రయివేటు పాఠశాల యాజమాన్యం తీరుతో తల్లిదండ్రులు ఆగ్రహం వ్యక్తం చేశారు. సదరు స్కూల్ యజమాని తమ్ముడి కొడుకు పుట్టిన రోజు ఉందని ఏకంగా స్కూల్‌కు సెలవు ప్రకటించడం చర్చనీయాంశం అయింది. వివరాల్లోకి వెళ్తే.. మండల కేంద్రంలోని ఓ ప్రయివేటు స్కూల్ కరస్పాండెంట్ తమ్ముడి కొడుకు పుట్టిన రోజు ఉందని స్కూల్‌ను మధ్యాహ్నం నుంచి పాఠశాలకు సెలవు ప్రకటించినట్లు తల్లిదండ్రులు పేర్కొన్నారు. ఇలా ఇష్టానుసారంగా సెలవు ప్రకటించడం సరికాదని, విద్యాశాఖాధికారులు స్పందించి విచారణ చేపట్టి చర్యలు తీసుకోవాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు.

ఓటింగ్ వాహనాలు ఏర్పాటు

నవతెలంగాణ-మద్నూర్

జుక్కల్ నియోజకవర్గంలోని ఏడు మండలాల పరిధిలో గల గ్రామాల్లోని వృద్ధులకు ఇంటి వద్దనే ఓటు హక్కు కల్పించేందుకు వాటికి కావలసిన ఓటింగ్ వాహనాలను ఏర్పాటు చేసినట్టు ఎన్నికల రిటర్నింగ్ అధికారి మను చౌదరి, అసిస్టెంట్ ఎన్నికల రిటర్నింగ్ అధికారి ఎండి ముజీబ్ తెలిపారు. మద్నూర్ ఎన్నికల రిటర్నింగ్ కార్యాలయం ఎదుట వాహనాలను ఏర్పాటు చేశారు. ఎన్నికల కమిషనర్ ఆదేశాల మేరకు ఓటింగ్ కోసం వాహనాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

బీఆర్ఎస్‌లో చేరికలు

నవతెలంగాణ-సదాశివనగర్

మండలంలోని తీమ్మోజివాడి గ్రామంలో మంగళవారం ఎల్లారెడ్డి నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి జాజల సురేందర్ ఆధ్వర్యంలో కాంగ్రెస్, బీజేపీ నుంచి బీఆర్ఎస్‌లో చేరినట్టు పార్టీ గ్రామ అధ్యక్షుడు పొన్న పెద్ద నర్సయ్య తెలిపారు. ఈ కార్యక్రమంలో సాకలి రాజన్న, పొన్న శంకర్, శీను నాయక్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ వడ్ల రాజేందర్, మర్కంటి బుచ్చయ్య, మాజీ ఉపసర్పంచ్ డాకయ్య తదితరులు పాల్గొన్నారు.

ఇంటింటా ప్రచారం

నవతెలంగాణ-గాంధారి

గాంధారి మండలంలో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి తరపున ఇంటింటా ప్రచారం నిర్వహించారు. మండల కేంద్రంలో మండల సర్పంచుల ఫోరం అధ్యక్షుడు గాంధారి సర్పంచ్ మమ్మాయి సంజీవ్ ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారం చేపట్టారు. కారు గుర్తుకు ఓటువేసి సురేందర్‌ను గెలిపించాలని కోరారు.


ప్రచారం చేస్తున్న సర్పంచ్

మద్యం సీసాలు పట్టివేత

నవతెలంగాణ-గాంధారి

గాంధారి మండల కేంద్రం నుండి సోమవారం రాత్రి సమయంలో గాంధారి నుండి చర్మల్ వైపు వెళ్ళుచున్న వాహనాలను తనిఖీ చేస్తుండగా.. మద్యం సీసాలను పట్టుకున్నట్టు ఎక్సైజ్ అధికారులు తెలిపారు. 8 మద్యం పెట్టెలను స్వాధీనం చేసుకోగా.. అందులో 384 మద్యం సీసాలు ఉన్నట్టు తెలిపారు. ఆటోను సీజ్ చేసి కేసు నమోదు చేసినట్టు ఎల్లారెడ్డి ఎక్సైజ్ అధికారులు తెలిపారు. వాహనాల తనిఖీలో పాల్గొన ఎస్ఐ ఎమ్‌డి జలీలుద్దీన్, హెడ్ కానిస్టేబుల్ భూపాల్, కానిస్టేబుల్ ఇ రమిధర్ రెడ్డి, సంటివ్ శాండ్, గోవింల్ విన్నారని.

బీఆర్ఎస్‌లో పలువురు చేరిక

నవతెలంగాణ-లింగంపేట్

లింగంపేట్ మండలంలోని లింగంపల్లి గ్రామానికి చెందిన పలువురు మంగళవారం జిల్లా గ్రంధాల మాజీ చైర్మన్ ఎదురుగట్ల సంపత్ గౌడ్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు. లింగంపల్లి గ్రామానికి చెందిన కుమ్మరి శాలివాహన సంఘం అధ్యక్ష కార్యదర్శులు సభ్యులు 50 మంది బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బండి రాజయ్య కుమ్మరి భీమయ్య గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో చేరిన ఉపసర్పంచ్

నవతెలంగాణ-బోధన్

సాలూర మండలం ఫతేపూర్ గ్రామ ఉప సర్పంచ్ సావిత్రి సోమవారం రాత్రి బీఆర్ఎస్ పార్టీ నుంచి కాంగ్రెస్ పార్టీలో చేరారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు రమేష్, కౌన్సిలర్ శరత్ రెడ్డి ఆమెక కాంగ్రెస్ పార్టీ కండువా వేసి పార్టీలో ఆహ్వానించారు.

కామారెడ్డిలో మరింత అభివృద్ధి

• అందుకే కేసీఆర్ పోటీ

: విప్ గంపగోవర్ధన్

నవతెలంగాణ-రాజంపేట్

కామారెడ్డిని మరింత అభివద్ధి చేయడం కేసీఆర్ ముఖ్య ఉద్దేశం అని అందుకే ఇక్కడి నుంచి పోటీ చేస్తున్నారని ప్రభుత్వ విప్ గంప గోవర్ధన్ అన్నారు. మండలంలోని ఆరేపల్లి, తలమడ్ల, పొందుర్తి శివాయిపల్లి, గ్రామాల్లో మంగళవారం ఎన్నికల ప్రకారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... కామారెడ్డిలో కెసిఆర్ గెలుపుతో కామారెడ్డి అభివద్ధి మీ చెందుతుందని ఆయన గుర్తు చేశారు. కాంగ్రెస్ పార్టీ హయాంలో కేవలం 200 రూపాయలు మాత్రమే పింఛన్ ఇచ్చారని ప్రస్తుతం కేసీఆర్ ప్రభుత్వం 2,000 రూపాయల పింఛన్ ఇస్తుందని ఎలక్షన్ల అనంతరం బి ఆర్ఎస్ అధికారంలోకి రాగానే రెండువేల పింఛన్ ను పెంచుతామని ఆయన గుర్తు చేశారు. దేశంలో ఎక్కడా లేని విధంగా దివ్యాంగులకు 4000 రూపాయల పింఛన్ ఇస్తున్నట్టు తెలిపారు. తొమ్మిదిన్నర సంవత్సరాలలో రాష్ట్రం ఎంతగా అభివద్ధి చెందిందో ప్రజలు గుర్తించాలని సూచించారు. అసైన్డ్ భూములు ఉన్న అన్ని కులాల వారికి మూడోసారి బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే వారి పేర్లపై పట్టాలు ఇస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల బీఆర్ఎస్ అధ్యక్షులు, రైతు సమన్వయ సమితి అధ్యక్షులు బిక్కాజి బలవంతరావు, పిఎసిఎస్ చైర్మన్ నల్లవెల్లి అశోక్, జూకంటి మోహన్ రెడ్డి, సీనియర్ నాయకులు కమలాకర్ రావు, వివిధ గ్రామాల సర్పంచులు, పని గంగ కిషన్, విట్టల్ రెడ్డి, యాదగిరి, ఎంపీటీసీలు బాలరాజ్ గౌడ్, గ్రామ అధ్యక్షులు,రాజలింగం, లింగం, మాణిక్యం, నాయకులు సిద్దేశ్వర్, బాల్రెడ్డి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న విప్ గంపగోవర్ధన్

అమ్మా, అక్కా, తమ్ముడు..

-మొదటిపేజీ తరువాయి

పాల్గొంటున్నారు.

నిజామాబాద్ అర్బన్‌లో బిగాల గణేశ్‌గుప్త భార్య బిగాల లత పలు కాలనీల్లో, అపార్ట్‌మెంట్ వాసులను కలుస్తూ విస్తృతంగా ప్రచారం నిర్వహిస్తున్నారు. నగరంలో చేపట్టిన అభివృద్ధి పనులను, మహిళల సంక్షేమం కోసం బీఆర్ఎస్ పార్టీ అమలు చేసిన సంక్షేమ పథకాలను మహిళలకు వివరిస్తున్నారు. అటు ఆర్మూర్‌లో ఎమ్మెల్యే జీవన్‌రెడ్డి భార్య రజితరెడ్డి, కాంగ్రెస్ అభ్యర్థి వినయ్‌రెడ్డి భార్య అనోన్య రెడ్డి, బీజేపీ అభ్యర్థి పైడి రాకేశ్‌రెడ్డి కుటుంబీకులు ప్రచారంలో చురుగ్గా పాల్గొంటున్నారు. ఇక బాల్కొండ నియోజక వర్గంలో మంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డి భార్య సతీమణి నీరజారెడ్డి, ముత్యాల సునీల్‌కుమార్‌రెడ్డి భార్య దీప్తి అభ్యర్థులకు తోడుగా నిలుస్తూ ప్రచారంలో ముమ్మరంగా పాల్గొంటున్నారు.

బాన్సువాడలో కాంగ్రెస్ అభ్యర్థి ఏనుగు రవీందర్‌రెడ్డి భార్య, నిజామాబాద్ రూరల్‌లో బాజిరెడ్డి గోవర్ధన్ తరపున ఆయన భార్య వినోదిని రెడ్డి, కోడలు విపంచి జగన్, కుటుంబీకులు మండలాలను చుట్టి వస్తున్నారు. ఎల్లారెడ్డిలో సైతం బీఆర్ఎస్, కాంగ్రెస్ అభ్యర్థుల తరఫున వారి కుటుంబీకులు ప్రచార కార్యక్రమాల్లో ఉదయం నుంచి రాత్రి వరకు పాల్గొంటున్నారు. జుక్కల్‌లో ఎమ్మెల్యే షిండే తరపున ఆయన భార్యతో పాటు కుటుంబీకులు ఓటర్లను కలుస్తూ మరోసారి గెలిపించాలని కోరుతున్నారు. బోధన్‌లో షకిల్ భార్య ఆయేషా ఫాతిమ ఎన్నికల కంటే ముందు నుంచి ప్రజల్లో ఉంటున్నారు. ఫౌండేషన్ ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలు చేపడుతున్నారు. ప్రస్తుతం ప్రచారంలో పాల్గొంటున్నారు.

కాంగ్రెస్‌లోకి బీఆర్ఎస్ ఎంపీపీ


కాంగ్రెస్‌లో చేరిన ఎంపీపీ

నవతెలంగాణ-ఎల్లారెడ్డి

ఎల్లారెడ్డి ఎంపీపీ మాధవి బాలరాజ్ గౌడ్ బీఅర్ఎస్ పార్టీ కి రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీలో చేరారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మదన్‌మోహన్ మంగళవారం వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

అరోగ్య మహిళపై అవగాహన

నవతెలంగాణ-సదాశివనగర్

తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల మహిళా డిగ్రీ కళాశాల కామారెడ్డి (మర్కల్) యందు ప్రిన్సిపల్ డా. వి. రాధిక ఆధ్వర్యంలో ఆరోగ్య మహిళా అనే కార్యక్రమాన్ని డాక్టర్ అస్మా ఆఫ్షీన్ గారి నేతృత్వంలో నిర్వహించారు. యాభై మంది విద్యార్థినులకు రక్త సేకరణ ద్వారా వ్యాధి నిర్ధారక పరీక్షలు చేసి వాటికి సంబంధించిన రిపోర్ట్స్ మందుల పంపిణీ చేశారు. ముఖ్యంగా బి. పి., షుగర్, హెమోగ్లోబిన్ శాతం, థైరాయిడ్, క్రియాటిన్, ఎనిమియా, స్త్రీల రుతు చక్ర సంబంధ సమస్యలకు పరీక్షలు చేశారు.

అనుమానాలకు, అపోహాలకు తావివ్వొద్దు


కామారెడ్డిలో మాట్లాడుతున్న కలెక్టర్ జితేశ్ వి పాటిల్

-మొదటిపేజీ తరువాయి

కార్యాలయాల్లో ఏర్పాటు చేసిన ఫెసిలిటేషన్ సెంటర్లు, పోలింగ్, కౌంటింగ్ కోసం చేపట్టిన కసరత్తులు ఆరా తీశారు. పట్టణ ప్రాంతాల్లోని పోలింగ్ కేంద్రాల్లో వంద శాతం, గ్రామీణ ప్రాంతాల్లోని పోలింగ్ కేంద్రాలలో 60 శాతం వెబ్ క్యాస్టింగ్ చేయాలని, మిగిలిన పోలింగ్ కేంద్రాల బయట సిసి కెమేరాలు ఏర్పాటు చేయాలని సీఈఓ సూచించారు. నూతన ఓటర్లకు పోస్టల్ శాఖ ద్వారా ఓటర్ గుర్తింపు కార్డులు పంపిణీ జరిగేలా చర్యలు తీసుకోవాలని, వాటి వివరాలను సమర్పించాలని అన్నారు. జిల్లాలో ప్రతి ఓటరుకు ఓటరు సమాచార స్లిప్పులు పంపిణీ చేయాలని, ప్రతి రోజూ ఓటరు సమాచార స్లిప్పుల పంపిణీ పై నివేదిక అందించాలని, ప్రతి రోజూ నోడల్ అధికారి ద్వారా ఓటరు సమాచార స్లిప్పుల పంపిణీ పై రివ్యూ నిర్వహించాలని అన్నారు. ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలో ఈవిఎం యంత్రాల ర్యాండమైజేషన్ పూర్తి చేసి, ఈవిఎం కమిషనింగ్ ప్రక్రియ ప్రారంభించాలని అన్నారు. పోలింగ్ సిబ్బంది ర్యాండమైజేషన్ ప్రక్రియ పూర్తి చేసి, వారికి అవసరమైన శిక్షణ అందించారా అని అడిగి తెలుసుకు న్నారు. ప్రతి అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో ఈవిఎం యంత్రాల డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలు, రిసెప్షన్ కేంద్రాల వద్ద పక్కాగా ఏర్పాట్లు చేయాలని, ఎలాంటి పొరపాట్లకు ఆస్కారం ఉండకూడదని హితవు పలికారు. ఎన్నికల ప్రచారానికి సంబంధించిన సమావేశాలు, సభలు నిర్వహించు కునేందుకు రాజకీయ పార్టీల ప్రతినిధుల, అభ్యర్థుల నుంచి సువిధ పోర్టల్ ద్వారా వచ్చే దరఖాస్తులకు ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ, నిర్ణీత గడువులో అనుమతులు మంజూరు చేయాలని అన్నారు. ఎన్నికల ప్రవర్తన నియమావళి ఉల్లంఘనలపై వచ్చే ఫిర్యాదులను తక్షణమే స్పందిస్తూ, ఎఫ్ ఐ ఆర్ లు నమోదు చేయించాలని సూచించారు. వీడియో కాన్ఫరెన్స్‌లో కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు, అదనపు కలెక్టర్లు చిత్రామిశ్రా, పి.యాదిరెడ్డి, నగరపాలక సంస్థ కమిషనర్ ఎం.మకరందు, నిజామాబాద్ రూరల్, ఆర్మూర్ రిటర్నింగ్ అధికారులు రాజేంద్ర కుమార్, వినోద్ కుమార్ పాల్గొన్నారు.

బీడీ కార్మికుల సమస్యలు పరిష్కరిస్తామని

ఎన్నికల మ్యానిఫెస్టోలో చేర్చాలి

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ

బీడీ కార్మికుల సమస్యలు పరిష్కరిస్తామని వివిధ రాజకీయ పార్టీల నాయకులు తమ ఎన్నికల మ్యానిఫెస్టో లో చేర్చి పరిష్కరించాలని కార్మిక సంఘం నాయకులు డిమాండ్ చేశారు. జిల్లా కేంద్రంలో గల ఆర్ఎన్ ఫంక్షన్ హాల్ లో తెలంగాణ ప్రగతిశీల బీడీ వర్కర్స్ యూనియన్ (ఐఎఫ్‌టీయు) ఆధ్వరంలో మంగళవారం జిల్లా సదస్సును జిల్లా అధ్యక్షులు బి సూర్య శివాజీ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సదస్సుకు ముఖ్య అతిథిగా హాజరై యూనియన్ రాష్ట్ర గౌరవ అధ్యక్షులు బి భూమన్న మాట్లాడుతూ నిజామాబాద్ జిల్లాలో రెండు లక్షలు, రాష్ట్ర వ్యాప్తంగా ఏడు లక్షల మంది బీడీ కార్మికులు బీడీ పరిశ్రమసౌ బతుకుతున్నారని అన్నారు. కేంద్ర నరేంద్ర మోడీ ప్రభుత్వం, కెసిఆర్ రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజల ఆరోగ్యాలు దెబ్బతింటున్నాయనే సాకుతో బీడీ పరిశ్రమను పూర్తిగా నిర్వీర్యం చేసి బడా పెట్టుబడుదా రులకు సిగరెట్



సమావేశంలో మాట్లాడుతున్న భూమన్న

కంపెనీలకు లాభం చేకూర్చే విధంగా కోట్పా చట్టాన్ని అమలు చేయాలని చూస్తున్నారని ఆరోపించారు. బీడీ కార్మికులకు ప్రయత్నం మాయ ఉపాధి అవకాశాలు చూపెట్టకుండా కొట్ప చట్టం తెచ్చే ప్రయత్నం చేయటం కార్మిక వ్యతిరేకమైందని అన్యాయమైందని అన్నారు బీడీ పరిశ్రమపై జీఎస్టీ ని విధించి పరిశ్రమ నడ్డి విరిచిందని విమర్శించారు. ఇప్పటికే పరిశ్రమ సరిగ్గా నడవక నెలకు వారం పది రోజుల పని మాత్రమే దొరుకుతుందని అన్నారు. ఎన్నికల మ్యానిఫెస్టోలో కోట్పా చట్టాన్ని బీడీ పరిశ్రమ నుంచి మినాయింపు ఇస్తామని, బీడీ పరిశ్రమపై విధించిన జీఎస్టీని రద్దు చేస్తామని హామీ ఇచ్చి అమలు చేసే వారికే ఎన్నికల్లో ఎన్నుకోవాలని కార్మికులకు పిలుపునిచ్చారు. అనంతరం జిల్లా అధ్యక్షులు శ్రీ సూర్య శివాజీ మాట్లాడుతూ బీడీ కార్మికులకు ప్యాకింగ్ కార్మికులకు చాటర్స్ కు బీడీ కమిషన్ దార్లకు ఎలాంటి ఆంక్షలు లేకుండా నెలకు 4000 వేల రూపాయల జీవన భృతి ఇవ్వాలని, ధరలకు అనుగుణంగా కనీస వేతన జీవోను విడుదల చేసి అమలు చేయాలని డిమాండ్ చేశారు. సదస్సులో జిల్లా ప్రధాన కార్యదర్శి జేపీ గంగాధర్ జిల్లా ఉపాధ్యక్షులు ఎం శివకుమార్ వి. పద్మ జిల్లా సహాయ కార్యదర్శి లు ఎం సుప్రియ డి పోశెట్టి ఎల్ లక్ష్మి ఏ ధనలక్ష్మ లతో పాటు జిల్లా నాలుగు మూలాల నుండి 200 వందల మంది కార్మిక ప్రతినిధులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి పరీక్షల్లో సత్తా చాటిన నలంద విద్యార్థులు



నలంద విద్యార్థులుతో ఉపాధ్యాయ బృందం

నవతెలంగాణ-ఆర్మూర్

ఈ- అభ్యాస్ అకాడమీ హైదరాబాద్ ఆధ్వర్యంలో తెలంగాణ వ్యాప్తంగా నిర్వహించిన ఐఐటి ఆర్ఎస్ఎం రాష్ట్రస్థాయి పరీక్షల్లో పట్టణంలోని మామిడిపల్లి నలంద హైస్కూల్ విద్యార్థులు ఉత్తమ ర్యాంకులు సాధించారు. ఫ్యాక్ట్ ఒలంపియాడ్ విభాగంలో రాష్ట్రస్థాయి లో ప్రథమ ర్యాంకు సిహెచ్. సహస్ర మూడవ ర్యాంకు ఎన్. స్ఫూర్తి నాలుగవ ర్యాంకు ఎన్. భావన రెడ్డిలు సాధించారు. గ్లోబల్ ఒలంపియాడ్ విభాగంలో మూడో తరగతి నుండి డి. మాధవ సాయి రాష్ట్రస్థాయి మూడవ ర్యాంకు, ఆశ్రిత, యశ్విక్, త్రినయన్, 8వ ర్యాంకును, ప్రాచీ 9వ ర్యాంకు, చైతన్య సుమంత్ పదవ ర్యాంకు సాధించారు నాలుగవ తరగతి విభాగంలో అభినయ్, రిషిక, సింధూష రాష్ట్రస్థాయి ఏడవ ర్యాంకు తన్మయశ్రీ, శశాంక్ ఎనిమిదవ ర్యాంకు, అక్షర, సుదీక్ష, సాయి విశ్వతేజ్ 9వ ర్యాంకును యువరాజ్ పదవ ర్యాంకును సాధించారు.

ఐదవ తరగతి విభాగంలో ప్రీతి, వెంకటలక్ష్మి, గీతామృత రాష్ట్రస్థాయి 10వ ర్యాంకు సాధించారు. ఇంతటి ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థిని విద్యార్థులకు వారి తల్లిదండ్రుల సమక్షంలో పాఠశాల యాజమాన్యం సర్టిఫికెట్స్ అందించి విద్యార్థులను మంగళవారం అభినందించారు. పాఠశాల యాజమాన్యం మాట్లాడుతూ ఆర్మూర్ డివిజన్‌లో విద్యార్థులకు నాణ్యమైన విద్యతోపాటుగా ఐఐటీని కూడా బోధిస్తున్న ఏకైక పాఠశాల నలంద అని తెలిపారు. భవిష్యత్తులో ఈ పోటీ ప్రపంచాన్ని విద్యార్థులు అధిగమించేలా ఇలాంటి పరీక్షలనెన్నో ప్రతి ఏటా నిర్వహిస్తూ విద్యార్థుల పురోగతికి కృషి చేస్తున్నామని అన్నారు. కార్యక్రమంలో పాఠశాల యాజమాన్యం ప్రసాద్ సాగర్ ఐఐటీ ఫ్యాక్ట్ ఒలంపియాడ్ సైన్స్ ఇంచార్జ్ సందీప్, గ్లోబల్ ఎలంపియాడ్ ఇంచార్జ్ వాసవి విద్యార్థులు తల్లిదండ్రులు, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

షకిల్ ఆమేర్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలి

నవతెలంగాణ-ఎడపల్లి

మండలంలోని ఎడపల్లి, మంగల్‌పహాడ్, కుర్నాపల్లి గ్రామాల్లో బీఆర్ఎస్ పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు ,కార్యకర్తలు మంగళవారం ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. కుర్నాపల్లిలో బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఎడపల్లి మండల ఎంపీటీసీల ఫోరం మండల అధ్యక్షులు వెంకయ్య గారి రాంరెడ్డి ఆధ్వర్యంలో, ఎడపల్లిలో ఎస్సీ సెల్ ఎడపల్లి మండల అధ్యక్షులు కర్రోల్ల గంగాధర్ ఆధ్వర్యంలో ప్రచారం చేశారు. బోధన్ నియోజకవర్గ అభ్యర్థి మహమ్మద్ షకిల్ ఆమేర్‌ను భారీ మెజార్టీతో మూడోసారి గెలిపించాలని ఓటర్లను కోరారు. నియోజకవర్గ అభివృద్ధి పనుల గురించి తెలిపారు. ప్రచారంలో బూడిద గంగాధర్, మొద్దొల్ల, సురేష్, ఏనుగు శ్రీనివాస్, పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

కుర్నాపల్లిలో ఎడపల్లి మండల ఎంపీటీసీల ఫోరం



ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

అధ్యక్షులు వెంకయ్య గారి రామ్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రచారాన్ని నిర్వహించారు. గడపగడపకు తిరుగుతూ బోధన్ అసెంబ్లీ ఎమ్మెల్యే అభ్యర్థి మహమ్మద్ షకీల్ ను భారీ మెదడుత గెలిపించాలని ప్రజలను కోరారు. ఆయన వెంట, సర్పంచ్ దుబ్బాక సావిత్రి. రవీందర్ గౌడ్. నాయకులు, కొండ సాయిలు, కాజామీయా ఉన్నారు.

బాజిరెడ్డిని అధిక మెజార్టీతో గెలిపించుకుందాం

- ఎంపీపీ నల్ల సారిక హన్మంత్ రెడ్డి

నవతెలంగాణ-ధర్పల్లి

మండలకేంద్రంలో ఎంపీపీ నల్ల సారిక హన్మంత్ రెడీ ఆధ్వర్యంలో మంగళవారం ఇంటింటికి ప్రచారం నిర్వహించారు. పది సంవత్సరాలుగా ప్రభుత్వం చేసిన అభివృద్ధి గురించి ప్రజలకు వివరించారు. రూరల్ అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్‌కు మరోసారి ఓటు వేసి అధిక మెజారిటీతో గెలిపించుకుందామని పిలుపు నిచ్చారు. కేసీఆర్ ప్రభుత్వమే రానుందని గోవన్నకు మంత్రి అయ్యే అవకాశం ఉందని తెలిపారు. దీంతో మన ప్రాంతం మరింత అభివృద్ధి సాధిస్తుందని ఆమె ప్రజలకు వివరించారు. కార్యక్రమంలో సర్పంచ్ పెద్ద బాలరాజ్,



ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

సొసైటీ చైర్మెన్ మల్లికార్జున్, కిషోర్ రెడ్డి, పుప్పాల సుభాష్, రాజ్పాల్, సురేందర్, నజీర్, మంచికంటి నరేందర్, రాణి, భార్గవ్, నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

మంగళ్ పహాడ్‌లో కాంగ్రెస్ నాయకుల ప్రచారం

నవతెలంగాణ-ఎడపల్లి

బోధన్ నియోజకవర్గ అసెంబ్లీ ఎన్నికల్లో భాగంగా కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా పొద్దుటూరి సుదర్శన్ రెడ్డి పోటీలో ఉన్న సందర్భంగా చేతి గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరుతూ కాంగ్రెస్ పార్టీకి చెందిన నాయకులు మంగళవారం మంగల్‌పహాడ్‌లో గడప గడపకు ప్రచారాన్ని నిర్వహించారు. ఈసారి జరిగే ఎన్నికల్లో పొద్దుటూరు సుదర్శన్ రెడ్డి రెడ్డి గెలుపు ఖాయమని నాయకులు ఆశ భావం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ అధిష్టానం పొందుపరిచిన కరపత్రంలో ఇచ్చిన హామీలను మాత్రం కచ్చితంగా కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక నెరవేరుస్తుందని ప్రజలకు వివరించారు. కార్యక్రమంలో బురెడి జయరాం, ఇల్తెపు, లక్ష్మి, చేపూర్ శ్రీనివాస్ గౌడ్, పార్టీ నాయకులు వేరువేరుగా ప్రచారాన్ని నిర్వహించారు.ప్రథ

క్రాంగ్రెస్ పార్టీలో చేరిక



నవతెలంగాణ- బాల్కొండ

బాల్కొండ మండలంలోని బోదేపల్లి గ్రామానికి చెందిన సామ మాల రెడ్డి వీడిసి అధ్యక్షులు, ఎన్డీసీసీ సొసైటీ వైస్ చైర్మన్ మంగళవారం ముత్యాల సునీల్ కుమార్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. వన్నెల్ బి గ్రామానికి చెందిన అంబేద్కర్ సంఘ సభ్యులు ప్రమోద్, రాజశేఖర్, తరుణ్, రుత్విక్, నితీష్,నితిన్ మరో 30 మంది కాంగ్రెస్ పార్టీలో చేరారు . వారికి ముత్యాల సునీల్ కుమార్ పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు.

కౌన్సిలర్‌పై ఎన్నికల అధికారికి ఫిర్యాదు

నవతెలంగాణ-బోధన్

బోధన్ పట్టణంలోని 35వ వార్డులో ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ కార్యకర్తలను స్థానిక కౌన్సిలర్ బెదిరించి భయాందోళనలకు గురి



ఫిర్యాదు పత్రాన్ని అందజేస్తున్న కార్యకర్తలు

చేశాడని మంగళవారం ఫిర్యాదు చేశారు. ఆయనపై చట్టరిత్యా చర్యలు తీసుకోవాలని పేర్కొంటూ బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు రవీందర్ యాదవ్, రవిశంకర్ గౌడ్ తదితరులు ఎన్నికల రిటర్నింగ్ అధికారి, ఆర్డీఓ రాజాగౌడ్‌కు ఫిర్యాదు చేశారు.

ప్రపంచ మత్స్య కారుల దినోత్సవ శుభాకాంక్షలు

నవతెలంగాణ-నిజామాబాద్‌సిటీ

ముదిరాజ్ బంధువులకు ప్రపంచ మత్స్య కారుల దినోత్సవ శుభాకాంక్షలు అని నిజామాబాద్ జిల్లా అధ్యక్షులు మెతుకు శివకుమార్ ముదిరాజ్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ ముదిరాజ్ మహాసభ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ బండ ప్రకాష్ తెలంగాణ ముదిరాజ్ మహాసభ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు, ప్రపంచ మత్స్యకారుల దినోత్సవం సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారని పేర్కొన్నారు. ముదిరాజ్ మహాసభ 21 నవంబర్ 2014న ఆవిర్భవించి రాష్ట్రంలో, జిల్లాలో కార్యక్రమాలు చేస్తూ ముందుకు పోతుందని తెలిపారు. అన్ని జిల్లాలలోని ముదిరాజులకు మత్సకార సభ్యత్వాలు కోసం డాక్టర్ బండ ప్రకాష్ ముదిరాజ్ చొరవతో ఇప్పించారని పేర్కొన్నారు. మిగతా మండలాల, గ్రామాల ముదిరాజు ల మత్స్యకారులకు సభ్యత్వాలు ఇప్పించడానికి మరింత కృషి చేస్తామని తెలిపారు. ముదిరాజ్ మత్స్యకారులు ఐక్యంగా మరెన్నో సాధించుకోవచ్చునని పేర్కొన్నారు.

సెల్ ఫోన్ అందజేత

నవతెలంగాణ-మోర్తాడ్

మండలంలోని వడ్యాట్ గ్రామానికి చెందిన శ్రీనివాస్ గౌడ్, ద్విచక్ర వాహనంపై వెళ్తుండగా సెల్ ఫోన్ పోగొట్టుకున్నాడు. పోగొట్టుకున్న ఫోన్‌ను కనుక్కొని బాధితుడికి అందజేసినట్లు ఎస్సై అనిల్ రెడ్డి మంగళశారం తెలిపారు. ప్రత్యేక యాప్ ద్వారా పోగొట్టుకున్న సెల్ ఫోన్లను గుర్తించి బాధితులకు అందివ్వడం జరుగుతుందని ఎస్ఐ తెలిపారు. నెల రోజుల క్రితం పోయిన సెల్ ఫోన్ రెండు రోజుల క్రితం గుర్తించి అందజేశామని తెలిపారు.

అవినీతి, ఫాసిస్టు, మతతత్వ పార్టీలను ఓడించాలి

- సీపీఐ(ఎంఎల్)



నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ

తెలంగాణ రాష్ట్ర శాసనసభ ఎన్నికలలో మతోన్మాద ఫాసిస్ట్ బిజెపిని జతగా నడుస్తున్న బీఆర్ఎస్‌ను ఓడించాలని సిపిఐ (ఎంఎల్) ప్రజాపంథా నాయకులు అన్నారు. డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో డివిజన్ కార్యదర్శి ఎం.వెంకన్న అధ్యక్షతన నిజామాబాద్‌జిల్లాకేంద్రంలోని ఎన్.ఆర్ భవన్, కోటగల్లిలో ఎన్నికల జనరల్ బాడీ సమావేశం మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఐ (ఎంఎల్) ప్రజాపంథా జిల్లా కార్యదర్శి వనమాల కృష్ణ మాట్లాడుతూ.. బిజెపి, ఆర్ఎస్ఎస్ దేశంలో ప్రజల సమైక్యతను పెద్ద ఎత్తున దెబ్బతీస్తున్నాయన్నారు. తమ ఓటు బ్యాంకు రాజకీయాల కోసం మతోన్మాదాన్ని రెచ్చగొడుతున్నాయన్నారు. రాష్ట్రంలో కేసీఆర్ సర్కార్ తెలంగాణ ప్రజల ఆకాంక్షలను నెరవేర్చడంలో విఫలమైందన్నారు. గత పది సంవత్సరాలుగా అవినీతి, నియంతృత్వ విధానాలతో కార్మికులను, నిరుద్యోగులను, విద్యార్థులను, ఉద్యోగులను ఉపాధ్యాయులను, అన్ని వర్గాల ప్రజలను కేసీఆర్ ప్రభుత్వం మోసం చేసిందన్నారు. బీఆర్ఎస్ తో చీకటి ఒప్పందంలో భాగంగానే, ఫాసిస్టు మతతత్వ బీజేపీ, ఎంఐఎం పార్టీలు మద్దతిస్తున్నాయన్నారు. నిరుపేదలకు ఇల్లు, ఇళ్ల స్థలాలు, నిరుద్యోగులకు ఉపాధి, ఉద్యోగ అవకాశాలు, కార్మికులకు కనీస వేతనాలు, ఉచిత నాణ్యమైన విద్య వైద్యం అందివ్వడంలో కేసీఆర్, మోడీ సర్కార్ పూర్తిగా వైఫల్యం చెందాయన్నారు. బీజేపీ ఎజెండాకు సహకరించే పాత్రను ఎంఐఎం చేస్తుందన్నారు. ప్రజా సంక్షేమాన్ని గాలికి వదిలి, ఓట్ల కోసం, సీట్ల కోసం ఈ మూడు పార్టీలు కుట్రలు పన్నుతున్నాయన్నారు. నిరంకుశ, ఫాసిస్టు, మతోన్మాద విధానాలను అవలంబిస్తున్న టిఆర్ఎస్, బీజేపీ, ఎంఐఎం పార్టీల అభ్యర్థులను ఓడించాలని, వారిని ఓడించగలిగే సమీప ప్రత్యర్థిని గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో సిఎల్సి జిల్లా ప్రధాన కార్యదర్శి ఆల్గోట్ రవీందర్, సిపిఐ(ఎంఎల్) ప్రజాపంథా నగర కార్యదర్శి ఎం.సుధాకర్, డివిజన్ సహాయ కార్యదర్శి సీహెచ్. సాయగౌడ్, డిచ్ పల్లి మండల కార్యదర్శి బి.మురళి, మోపాల్ మండల కార్యదర్శి డి.గంగమల్లు, పిఓడబ్ల్యూ జిల్లా అధ్యక్షులు వి.గోదావరి, జిల్లా ప్రధాన కార్యదర్శి కే.సంధ్యారాణి, పిడిఎస్యు జిల్లా ప్రధాన కార్యదర్శి కే. గణేష్, ఐఎఫ్టీయూ జిల్లా నాయకులు, పివైఎల్ జిల్లా నాయకులు, పిఓడబ్ల్యూ నాయకులు పార్టీ సభ్యులు పాల్గొన్నారు.

నవతెలంగాణ

ప్యాకేజీలకు ప్యాక్



- రోజుకో పార్టీ మారుతున్న నేతలు
- ప్యాకేజీ ఉచ్చులో రాజకీయ నాయకులు

నవతెలంగాణ-ముప్కాల్

నమ్మిన సిద్ధాంతాలు ఒకవైపు, రాజకీయ విలువలు మరోవైపు ఇలా ఆత్మాభిమానంతో కూడుకున్న దృక్పథంను ప్రస్తుతం రాజకీయ నాయకులు వదిలేస్తున్నారు. వారి స్వలాభం, అధికారం, డబ్బులే పరమావధిగా పార్టీలు మారుస్తూ తమ వ్యక్తిగత విలువలను సైతం దిగజార్చుకుంటున్నారు. వారికున్న నైతిక బాధ్యతలను పక్కన పెడుతూ రోజుకో పార్టీ మారుస్తున్నారు. 2023- సార్వత్రిక ఎన్నికల సమయంలో ప్రస్తుతం నిజామాబాద్ జిల్లావ్యాప్తంగా దాదాపు వేలాదిగా పార్టీలు మారారు. ప్రజలకు సేవచేయాలని రాజకీయాల్లోకి వచ్చా మంటూ నమ్మబలికి, వారి స్వంత లాభాల బాటలో పలు పార్టీలు మారుతూ రాజకీయప రంగా ముందుకు వెళ్తున్నారు. సేవా దృక్పథం తో రాజకీయాల్లో ఉన్న నేతలు ప్రస్తుత రాజకీ యాల్లో ఎవరు కనబడటం లేదు. అభివృద్ధి, ప్రజాసమస్యలపై పోరాడే నేతలు దేశ, రాష్ట్ర రాజకీయాల్లో కరువయ్యారు. ఎన్నికల నేపథ్యం లో వ్యక్తిగత లబ్ధికై పెద్దపీట వేస్తూ పార్టీలను ఫిరాయిస్తున్నారు. తెలంగాణ రాష్ట్రం కోసం ఉద్యమం ఉవ్వెత్తున ఎగిసిపడిన రోజుల్లో తెలంగాణ ఉద్యమకారులు రాష్ట్ర ఏర్పాటు కాంక్షను తమ భుజాలపై మోస్తూ బలిదానాలకు పాల్పడిన సందర్భాల్లో సమైక్యవాద పార్టీలను వీడాలని, పార్టీ మార్చాలని ఆలోచన చేయని పలువురు రాజకీయ నాయకులు ప్రస్తుతం తెలంగాణ నినాదాన్ని భుజాన వేసుకొని పార్టీలు మారుస్తున్నారు. తెలంగాణ ప్రత్యేక రాష్ట్రంలో జరుగుతున్న ఈ మూడో అసెంబ్లీ ఎన్నికల సమయంలో బీఆర్ఎస్ పార్టీతో తెలంగాణ సాధ్యమైందని కొందరు నేతలు బీఆర్ఎస్ పార్టీలో చేరుతున్నారు. మరోవైపు నాలుగున్నర కోట్ల తెలంగాణ రాష్ట్ర ప్రజల ఆకాంక్షను నెరవేర్చిన సోనియా గాంధీకి కృతజ్ఞతతో కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నామని అంటున్నారు. మరికొందరు నాయకులు ఉదయం, మధ్యాహ్నం, రాత్రి పూట ప్రధాన పార్టీల నాయకులు పార్టీలు మారుస్తూ హల్చల్ చేస్తున్నారు. పట్టణాలు, గ్రామాల్లో నాయకులు చెప్పిన వారికే ఓటు వేయాలనే పరిస్థితులు కనిపించవు కానీ నాయకులను తమ పార్టీలలో చేర్చుకుంటే గ్రామాల్లో చర్చలు జరిగి లాభం చేకూరుతుందనే ఆలోచనలతో ఎమ్మెల్యే అభ్యర్థులు పార్టీల కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్నారు. నాయకులకు, కార్యకర్తలకు ప్యాకేజీలు సమర్పించుకుంటూ పార్టీలలో చేర్చుకుంటున్నారు. ప్రధాన పార్టీలు డబ్బులు, పదవులు ఎరవేస్తూ ఆపరేషన్ ఆకర్ష్ చేపడుతూ వందలాది సంఖ్యలో నాయకులను చేర్చుకుంటున్నారు. ఇంతవరకు రాజకీయపరంగా సబబుగా ఉన్న, ప్రజల్లో చైతన్యం రావడంతో అలాంటి నేతలకు ఈ అసెంబ్లీ ఎన్నికల్లో ఓటుతో గుణపాఠం చెప్పడానికి ఓటర్లు సిద్ధమయ్యారు.

బాజిరెడ్డి కుటుంబ సభ్యుల ప్రచారం

నవతెలంగాణ-జక్రాన్‌పల్లి

మండల కేంద్రంలో ఇంటింటికి బాజిరెడ్డి కుటుంబ సభ్యుల ప్రచారం మంగళవారం కొనసాగింది. ప్రతి ఇంటికి వెళ్లి బాజిరెడ్డి గోవర్ధన్‌కు ఓటు వేసి మరోసారి అవకాశం ఇవ్వాలని కోరారు. దళిత బంధు రైతుబంధు, కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్, సీఎం రిలీఫ్ ఫండ్ వంటి పథకాలను వివరిస్తూ ప్రచారం కొనసాగించారు. కార్యక్రమంలో బాజిరెడ్డి గోవర్ధన్ భార్య వినోద, విపంచి జగన్, దీపిక అజయ్, శారద, ఎంపీపీ విమల రాజు, సర్పంచ్ చంద్రకళ బాలకిషన్, మనోహరాబాద్ సర్పంచ్ గంగాధర్, అర్గుల్ సింగిల్ విండో చైర్మన్ ఆర్మూర్ గంగారెడ్డి, మండల కోఆప్షన్ నెంబర్ బుల్లక్బర్ ఖాన్, గుండ్ల శంకర్ తదితరులు పాల్గొన్నారు.



ప్రచారం చేస్తున్న బాజిరెడ్డి కుటుంబ సభ్యులు

రేవంత్ రెడ్డి సభకు ఏర్పాట్లు పూర్తి

- ఆర్మూర్ చిన్న బాలరాజ్
- బహిరంగ సభ స్థలాన్ని పరిశీలించిన కాంగ్రెస్ నాయకులు

నవతెలంగాణ-ధర్పల్లి

అసెంబ్లీ ఎన్నికల్లో భాగంగా రూరల్ నియోజకవర్గంలోని ధర్పల్లి మండల కేంద్రంలో బుధవారం నిర్వహించే టీపీసీసీ అధ్యక్షులు రేవంత్‌రెడ్డి పాల్గొనే బహిరంగ సభ ఏర్పాట్లను పూర్తి చేసినట్లు మండల అధ్యక్షుడు ఆర్మూర్ చిన్న బాలరాజ్ తెలిపారు మంగళవారం సభ స్థలాన్ని జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు పరిశీలించారు. ఈసందర్భంగా మండల అధ్యక్షుడు మాట్లాడుతూ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఏర్పాటు చేసిన సభకు నియోజకవర్గంలోని 7 మండలకు చెందిన ప్రజలు పాల్గొననున్నారని సుమారు 30 వేలమందితో సభ నిర్వహించడం జరుగుతుందని అన్నారు. నాయకులు, కార్యకర్తలు ప్రజలు భారీఎత్తున పాల్గొని సభ విజయవంతం చెయ్యాలని కోరారు. నాయకులు తాహెర్ బిన్ హందాన్, నగేష్ రెడ్డి, చెలిమెల నర్సయ్య, సంతోష్ రెడ్డి, అబ్దుల్ హమీద్, రమేష్ గౌడ్, మిట్టపల్లి గంగారెడ్డి, కమ్మరి గంగాధర్, లచ్చల గంగాధర్, జెసిబి శ్రీనివాస్ పాల్గొన్నారు.



బహిరంగ సభ స్థలాన్ని పరిశీలిస్తున్న కాంగ్రెస్ నాయకులు

కమ్యూనిస్టు పార్టీ మద్దతుతో

కాంగ్రెస్ పార్టీకి మరింత బలం

- కాంగ్రెస్ పార్టీ అర్బన్ అభ్యర్థి షబ్బీర్ అలీ

నవతెలంగాణ-కంఠేశ్వర్

కమ్యూనిస్టు పార్టీ మద్దతుతో కాంగ్రెస్ పార్టీకి మరింత బలం ఏర్పడిందని, ఏఐటీయూసీ మద్దతు తెలుపుతుందని నిజామాబాద్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి షబ్బీర్ అలీ తెలిపారు. మంగళవారం రైస్ మిల్ ఫిట్టర్స్ యూనియన్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో నిజామాబాద్ అర్బన్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి మహమ్మద్ అలీ షబ్బీర్ పాల్గొని తనకు మద్దతు తెలిపిన వారికి ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా షబ్బీర్ అలీ మాట్లాడుతూ.. పేదల కోసం కమ్యూనిస్టులు పోరాడుతున్నారని అన్నారు. సిపిఐ, ఏఐటీయూసీ సంపూర్ణ మద్దతు తెలిపినందుకు ధన్యవాదాలు తెలుపుతున్నాని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో అధికారంలో రావడానికి కమ్యూనిస్టు పార్టీల మద్దతు ఎంతో ఉపయోగపడుతుందన్నారు. కాంగ్రెస్ పార్టీ, కమ్యూనిస్టు పార్టీలు నియంత పాలనపై కలిసి పోరాటం చేద్దామని తెలిపారు. ఇటు రాష్ట్రంలో అటు దేశంలో ఉన్న ప్రభుత్వాల నుండి విముక్తి కలిపిద్దాని అన్నారు.



మాట్లాడుతున్న కాంగ్రెస్ అభ్యర్థి షబ్బీర్‌అలీ

చేరికలు, ఏకగ్రీవ తీర్మానాలు

- సాదర స్వాగతం పలుకుతున్న మంత్రి

నవతెలంగాణ-కమ్మర్‌పల్లి

బాల్కొండ నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలకు ఆకర్షితులై నియోజకవర్గం లోని వివిధ పార్టీల నాయకులు, కార్యకర్తలు మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి సమక్షంలో మంగళవారం బీఆర్ఎస్ పార్టీలో చేరారు. పార్టీలో చేరిన వారిలో భీంగల్ మండలం బడాభీంగల్ గ్రామానికి చెందిన రంజిత్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ నుండి యువకులు, గల్ఫ్ నుండి విచ్చేసిన సోదరులు, ముదిరాజ్ యువకులు పార్టీలో చేరారు. భీంగల్ మండలం కొత్త తండాకు చెందిన సదర్ మాలావత్ మోహన్ సింగ్ నాయక్, కొత్త తండా గ్రామ శాఖ కాంగ్రెస్ అధ్యక్షులు గుగులోత్ గంగాధర్ నాయక్, బత్తిలాల్ గులాబీ కండువా కప్పుకున్నారు. భీంగల్ మండలం దేవక్కపేట గ్రామానికి చెందిన యువకులు, భీంగల్‌కు చెందిన మాజీ వార్డు మెంబర్ జావిద్ పార్టీలో చేరారు. వేల్పూర్ మండలం కోమన్ పల్లి గ్రామానికి చెందిన బిజెపి గ్రామ శాఖ అధ్యక్షులు కొత్తింటి పెద్ద రాజన్న, రామన్నపేట గ్రామ కాంగ్రెస్ కి చెందిన ముదిరాజ్ యువకులు, వెంకటాపూర్ గ్రామానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకులు గొండల మహేష్ బీఆర్ఎస్ పార్టీలో చేరారు. బాల్కొండ మండల కేంద్రానికి చెందిన శ్రీ ఆంజనేయ యూత్, వడ్ల సంఘం సభ్యులు బీఆర్ఎస్ నాయకులు ప్రవీణ్ గౌడ్ ఆధ్వర్యంలో పార్టీలో చేరారు. బాల్కొండ మండలం వన్నెల్ బి అంబేద్కర్ యూత్ సభ్యులు బీఆర్ఎస్ గూటికి చేరారు. వారికి కండువా కప్పి పార్టీలోకి మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి సాదరంగా ఆహ్వానించారు.



ఏకగ్రీవ తీర్మాన పత్రాన్ని అందజేస్తున్న సంఘం సభ్యులు

ఏకగ్రీవ తీర్మానం

బడా భీంగల్ గ్రామానికి చెందిన విశ్వ బ్రాహ్మణ సంఘం సభ్యులు మంగళవారం వేల్పూర్‌లోని స్వగృహంలో మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డిని కలిశారు. ఈ ఎన్నికల్లో సంపూర్ణ మద్దతు తెలియజేస్తూ చేసుకున్న ఏకగ్రీవ తీర్మానం కాపీని మంత్రి ప్రశాంత్ రెడ్డికి అందజేశారు.

కర్నాటక హామీలపై చర్చకు సిద్ధమా?

- కర్నాటక ఎమ్మెల్యే ప్రదీప్‌ఈశ్వర్, బాల్కొండ అభ్యర్థి సునీల్‌రెడ్డి

నవతెలంగాణ-మోర్తాడ్

కర్నాటక రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ చేపడుతున్న హామీలు అమలు కావడం లేదంటూ ప్రచారం చేస్తున్న వాటిపై బహిరంగ చర్చకు సిద్ధమా అంటూ కర్నాటక ఎమ్మెల్యే ప్రదీప్ ఈశ్వర్, బాల్కొండ కాంగ్రెస్ అభ్యర్థి సునీల్ రెడ్డి ప్రశ్నించారు. మంగళవారం మోర్తాడ్ ప్రజా నిలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ తెలంగాణ ప్రజలను మభ్యపెట్టడానికి కాంగ్రెస్ ప్రభుత్వం కర్నాటకలో ప్రవేశపెట్టిన పథకాలు అమలు కావడం లేదంటూ తప్పుడు ప్రచారాలు చేస్తున్న ప్రశాంత్ రెడ్డి బహిరంగ చర్చకు వేల్పూర్ చౌరస్తాకు రావాలని అన్నారు. తన అనుచర బృందంతో కర్నాటకకు తీసుకెళ్లడానికి తాము సిద్ధమని, తమ భద్రత సైతం కాంగ్రెస్ ప్రభుత్వమే భరిస్తుందని అన్నారు. కర్నాటక రాష్ట్రంలోని ఏ గ్రామానికి అయినా వెళ్లి కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న హామీలపై ప్రజలతో మాట్లాడి అమలు తీరు గురించి తెలుసుకోవాలని అన్నారు. తెలంగాణ ప్రజలను మోసం చేయడానికి తప్పుడు ఆరోపణలు చేస్తున్న అధికార పార్టీకి ప్రజలు గుణపాఠం చెప్తారని అన్నారు. రానున్న ఎన్నికల్లో ఓడిపోతామని తెలిసి ప్రశాంత్ రెడ్డి అబద్ధపు ప్రచారాలు చేస్తున్నారనిఅన్నారు. కర్నాటక రాష్ట్రానికి రావడానికి కారులోనైనా లేక ప్రత్యేక విమానాలు అయినా ఏర్పాటు చేసామని.. రావడానికి సిద్ధమా అంటూ ప్రశ్నించారు. కర్నాటకలో కాంగ్రెస్ ప్రభుత్వం గ్యారంటీ పథకాలను అమలు చేస్తున్నట్లయితే తెలంగాణ ప్రజలకు బహిరంగ క్షమాపణ చెప్తారని తెలిపారు. పత్యేక రాష్ట్రం సోనియా గాంధీ వల్లే సాధ్యమైందని, అలాంటి కాంగ్రెస్ ప్రభుత్వాన్ని వ్యతిరేకిస్తే ప్రజలు తప్పనిసరిగా గుణపాఠం చెప్తారని అన్నారు. తెలంగాణ కోసం పోరాడిన వారికి ఎమ్మెల్యే పదవులు ఇవ్వకుండా తమ కుటుంబ సభ్యులకే ఎమ్మెల్యే పదవులను ఇస్తూ తెలంగాణ ప్రజలను మోసం చేయడమే కాకుండా తెలంగాణ కోసం బలైన కుటుంబాలకు ఎన్ని సీట్లు ఇచ్చారో ప్రజలకు వివరించాలని ప్రశ్నించారు.



మాట్లాడుతున్న కర్నాటక ఎమ్మెల్యే ప్రదీప్‌ఈశ్వర్

కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ఏకకాలంలో 2లక్షల రుణమాఫీ చేస్తాం

- కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి ముత్యాల సునీల్ కుమార్



నవతెలంగాణ-కమ్మర్‌పల్లి

కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే రైతులకు ఏకకాలంలో రెండు లక్షల రుణమాఫీ చేస్తామని కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి ముత్యాల సునీల్ కుమార్ అన్నారు.పంట పెట్టుబడి సహాయం కింద ఎకరానికి ప్రతి సంవత్సరానికి రూ.15వేలు పెట్టుబడి సాయం అందిస్తామని,భూమిలేని రైతు కూలీలకు సంవత్సరానికి రూ.12వేల సాయం అందిస్తామని తెలిపారు.మంగళవారం మండలంలో ఉప్లూర్, నాగాపుర్, రాజరాజేశ్వరి నగర్ గ్రామాలలో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి ముత్యాల సునీల్ కుమార్ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా సునీల్ కుమార్ మాట్లాడుతూ తొమ్మిదిన్నర ఏళ్ల పాలనలో టిఆర్ఎస్ పార్టీ మంత్రి ప్రశాంత్ రెడ్డి బాల్కొండ ప్రజలను నిలువు దోపిడీ చేశారని, ఒకే కాంటాక్టర్ ను పెట్టుకొని కోట్ల రూపాయల దోపిడీ చేశారని అన్నారు.తెలంగాణ ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ కి ఒక అవకాశం ఇవ్వాలని తనను ఎమ్మెల్యేగా గెలిపించాలని ప్రజలను అభ్యర్థించారు.మహాలక్ష్మి పథకం ద్వారా ప్రతి మహిళ ఖాతాలో ప్రతినెల 2500 రూపాయలు జమ చేస్తామని తెలిపారు. ఆర్టీసి బస్సులో మహిళలకు ఉచిత ప్రయాణం అందిస్తామన్నారు. నియోజకవర్గంలో అహంకారాన్ని అంతమొందించి ప్రేమను గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఒక్కసారి అవకాశం ఇచ్చి ఎమ్మెల్యేగా గెలిపించాలని, నియోజకవర్గ ప్రజలకు సేవ చేసుకునే భాగ్యం కల్పించాలని కోరారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.

పోలింగ్ కేంద్రాలు తనిఖీ

నవతెలంగాణ-రెంజల్

మండలంలోని నీల జిల్లా పరిషత్ పాఠశాలలోని పోలింగ్ బూత్ కేంద్రాలను ఎన్నికల వ్యయ పరిశీలకు రాలు తానియా సింగ్ మంగళవారం సందర్శించారు. పోలింగ్ కేంద్రాలలోని సౌకర్యాలను ఆమె పరిశీలించారు. శాంతియుత వాతావరణంలో ఎన్నికలు జరిగేలా చూడాలని సిబ్బందిని ఆదేశించారు. ఆమె వెంట సిబ్బంది తోపాటు, ఎస్సై ఉదయ్ కుమార్, తమ కార్యదర్శి బి. రాణి, అంగన్వాడి కార్యకర్తలు పాల్గొన్నారు.

ఆరు గ్యారంటీలపై మొదటి సంతకం

- ఈ ఎన్నికలు బీఆర్ఎస్‌కు చివరివి
- కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ భూపతి రెడ్డి

నవతెలంగాణ-డిచ్‌పల్లి

ఈసారి జరిగే అసెంబ్లీ ఎన్నికలు బిఅర్ఎస్ ప్రభుత్వానికి చివరి ఎన్నికలని, బిఆర్ఎస్ ప్రభుత్వం అన్ని రంగాల్లో విఫలమైందని, గతంలో ఇచ్చిన హామీలను తుంగలో తొక్కి ప్రజలకు మాయ మాటలు చెబుతుందని, అలాంటి వారి మాటలను నమ్మవద్దని, నిరుద్యోగులకు ఉద్యోగం ఇవ్వకుండా మోసం చేసిందని, కాంగ్రెస్ అధికారం లోకి వచ్చిన వెంటనే ఆరు గ్యారంటీలపైన మొదటి సంతకం ఉంటుందని నిజామాబాద్ రూరల్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ రేకులపల్లి భూపతిరెడ్డి అన్నారు. మంగళవారం డిచ్ పల్లి మండలం లోని ముల్లంగి, ఘన్పూర్, డిచ్ పల్లి స్టేషన్, అమృతపూర్, ఇస్లాంపూర్, గొల్లపల్లి, నడిపల్లి, ఖిల్లా డిచ్ పల్లి తదితర గ్రామాల్లో ఎన్నికల ప్రచారం జోరుగా నిర్వహించారు. ఈసందర్భంగా భూపతిరెడ్డి మాట్లాడుతూ.. దళిత బంధు పథకం బీఆర్ఎస్ బంధుగా మారిందని అన్నారు. ఈసారి వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వమని, ప్రజల బతుకులు మారనున్నయని, కులం మతం ప్రాంతం భేదం లేకుండా ప్రజలు అందరించి చేతి గుర్తు కు ఓటు వేసి గెలిపించాలని కోరారు. 2018 ఎన్నికల సమయంలో కూడా ప్రజలకు కుల సంఘాలను బుట్టలో వేసుకోవడానికి బాజిరెడ్డి గోవర్ధన్ ప్రతి గ్రామానికి ప్రొసీడింగ్ కాపీలు అందజేశారని, ఇచ్చిన ఆ కాపీలకు నీదులు మంజూరు కాక పనులు ఎక్కడ జరగలేదన్నారు. మరోసారి కుల సంఘాల పేరున ప్రొసీడింగ్ పత్రాలు, ఆత్మీయ సమ్మేళనం పేరుతో ప్రజలను మభ్యపెడుతున్నారని, ఎవరిని మోసం చేయడానికి ఈ పత్రాలు, సమ్మేళనలని విమర్శించారు రైతు రుణ మాఫీ ఇతర హామీలు అమలు కాలేదన్నారు. దళితులకు మూడెకరాల భూమి, డబుల్ బెడ్రూమ్ ఇవ్వలేదని, రైతులకు సైతం 24 గంటల పాటు విద్యుత్ సరఫరా చేయకుండా ఎనిమిది గంటలే సరఫరా చేస్తున్నారని ఆరోపించారు. రేషన్ దుకాణాల ద్వారా 9 రకాల వస్తువులను అందజేస్తామని, పెళ్లి కానుకగా లక్ష రూపాయలతో పాటు తులం బంగారం అందజేస్తామన్నారు. రైతులకు రెండు లక్షల రుణమాఫీ ఒకేసారి చేస్తామన్నారు. 24 గంటలు వ్యవసాయానికి ఉచిత విద్యుత్, రూ.500 లకే గ్యాస్ సిలిండర్, వృద్ధులు వితంతువులు, బీడీ కార్మికులకు పెన్షన్ 4 వేలు అందజేస్తామని, మహిళలకు రాష్ట్ర వ్యాప్తంగా ఉచిత ఆర్టీసీ బస్సు సౌకర్యం, వరి, ఇతర పంటలకు గిట్టుబాటు ధర, బోనస్ అందజేస్తామని తెలిపారు. ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి 5 లక్షలు పూర్తి సబ్సిడీతో సహాయం, రెండు లక్షల ఉద్యోగాలు అందజేస్తామని, ఆరోగ్య శ్రీ పథకంలో 5 లక్షల వరకు ఉచిత వైద్య చికిత్స, విద్యార్థులందరికీ ఫీజు రీయింబర్స్మెంట్ అందజేస్తామన్నారు. గ్రామాల్లో బోనాలు, డప్పు వాయిద్యాలతో ఘన స్వాగతం పలికారు. కార్యక్రమంలో పిసిసి ప్రధాన కార్యదర్శి కాటిపల్లి నాగేశ్ రెడ్డి, ప్రొఫెసర్ డాక్టర్ విద్యా సాగర్ రావు,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు పోలసాని శ్రీనివాస్, డిచ్ పల్లి మండల అధ్యక్షులు అమృత పూర్ గంగాధర్, సీనియర్ నాయకులు మాజీ ఎంపీపీ కంచేట్టి గంగాధర్, నర్సారెడ్డి, డాక్టర్ శాదుల్లా, మాజీ సర్పంచ్ బుస సుదర్శన్, ఎజి దాస్, బిళ్ళ రమేష్, మాజీ కో ఆప్షన్ సభ్యులు శ్యాం సీన్, డిసిసిబి డైరెక్టర్ న్యాస రాజేశ్వర్, ముళ్ళంగి ఎంపిటిసి నర్సయ్య పాల్గొన్నారు.



కాంగ్రెస్‌లో చేరిన పలువురు నాయకులు, యువకులు

కాంగ్రెస్‌లో చేరిన మాజీ సర్పంచ్..

ఖిల్లా డిచ్ పల్లి మాజీ సర్పంచ్ ఎజి దాస్, ఆయా పార్టీలకు చెందిన యువకులు వందల సంఖ్యలో కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ రేకులపల్లి భూపతిరెడ్డి సమక్షంలో పార్టీలో చేరారు.పార్టీ కండువా వేసి సాదరంగా అహ్వానించారు.

ఇంటింటా బిగాల మహేష్ ప్రచారం

నవతెలంగాణ-కంఠేశ్వర్

బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి గణేష్ బిగాల, బీఆర్ఎస్ పార్టీ ఎన్. ఆర్ఐ గ్లోబల్ కో ఆర్డినేటర్ మహేష్ బిగాల మంగళవారం 9, 10 డివిజన్లలోని సాయి నగర్, ఇంద్రాపూర్, సంతోష్ నగర్, నాగారంలో ఇంటింటికి తిరుగుతూ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్ దండు నీతు కిరణ్, 9వ డివిజన్ కార్పొరేటర్ సాధు సాయి వర్ధన్, 10వ డివిజన్ కార్పొరేటర్ బొడిగం కోమల్ నరేష్, దండు శేఖర్, కర్ణ వర్ధన్ నాయకులు పాల్గొన్నారు.



కాంగ్రెస్ వస్తే మాట మీద నిలబడదు

- కాంగ్రెస్ వస్తే ఢిల్లీ చేతిలో కీలుబొమ్మలు
- రేషన్‌కార్డుల్లో గల్ఫ్‌కు వెళ్లిన వారి పేర్లు కొనసాగేలా చూస్తాం
- మంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డి

నవతెలంగాణ-కమ్మర్‌పల్లి

కాంగ్రెస్ అధికారంలోకి వస్తే వారు మాట మీద నిలబడే రకం కాదని రాష్ట్ర రోడ్లు భవనాల శాఖ మంత్రి, బీఆర్ఎస్ అభ్యర్థి వేముల ప్రశాంత్‌రెడ్డి అన్నారు. తెలంగాణను ఇచ్చి వెనక్కి తీసుకున్న ఆ పార్టీ గత చరిత్రే దీనికి నిదర్శనమని గుర్తు చేశారు. మంగళవారం బాల్కొండ నియోజకవర్గం కమ్మర్‌పల్లి మండలంలోని కోనాపూర్, కేసీ తాండా, కోనా సముందర్‌లలో ఆయన రాజ్యసభ సభ్యులు కేఆర్ సురేశ్‌రెడ్డితో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. తెలంగాణ ఉద్యమ సమయంలో తెలంగాణ రాష్ట్రాన్ని ఇస్తున్నట్లు ప్రకటించిన కాంగ్రెస్ పార్టీ 24 గంటల్లోపే యూ టర్న్ తీసుకోవడంతో ఎందరో ఉద్యమకారులు అమరులయ్యారన్నారు. అంత పెద్ద నిర్ణయాన్నే గంటల్లో వెనక్కి తీసుకున్న కాంగ్రెస్ చిన్న చిన్న విషయాలపై స్థిరమైన వైఖరిని కొనసాగించబోదన్నారు. కొత్త బీడీ పీఎఫ్ వచ్చిన వారికి పింఛన్లు మంజూరు కావాలంటే ఇక్కడ కేసీఆర్ నిర్ణయం తీసుకుంటే సరిపోతుందన్నారు. అదే కాంగ్రెస్ వస్తే కొత్త బీడీ పీఎఫ్ పింఛన్ల మీద ఢిల్లీలో సోనియాగాంధీ నిర్ణయం తీసుకుంటే గానీ ఇక్కడి కాంగ్రెస్ నేతలు ఏమీ చేయలేరన్నారు. తాను సీఎం కేసీఆర్‌తో ప్రత్యేకంగా విన్నవించి సంఘ భవనాలకు మంజూరు చేయించిన ప్రొసీడింగులను పనికి రానివని మాట్లాడుతున్న వ్యక్తి సన్యాసి అని విమర్శించారు. ఆ మంజూరు పత్రాలతో ఇప్పటికిప్పుడు కూడా నిర్మాణ పనులు ప్రారంభించుకోవచ్చన్నారు. గల్ఫ్‌కు వెళ్లిన వారి పేర్లు రేషన్‌కార్డుల్లోంచి తొలగించిన మూలంగా ఆ కుటుంబాలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను గుర్తించా మన్నారు. గల్ఫ్‌కు వెళ్లిన వారు అక్కడ పని దొరికితే ఉన్నట్టు లేదంటే తిరిగిరావడమే లాంటి పరిస్తితులను గమనించి ఇక మీదట రేషన్ కార్డుల్లోంచి వారి పేర్లను తొలగించే నిబంధనను ఎత్తివేసే ఆలోచన చేస్తున్నామన్నారు. విపక్షాల నాయకులు చెప్పుకోవడానికి వారు చేసిన అభివృద్ధి ఏమీ లేకనే తనపై అసత్య ఆరోపణలకు దిగు తున్నారని విమర్శించారు. తన దగ్గరికి వచ్చిన వారికి కడుపునిండా అన్నం పెట్టి పంపిస్తానే కానీ.. రూపాయి లంచం అడిగిన చరిత్ర తనది కాదన్నారు. గట్టుపొడిచిన వాగు కాలువ నీటిని ఎటువంటి ఇబ్బంది లేకుండా అందించే కృషి చేస్తానన్నారు. రెండు గ్రామాల్లో ప్రజలు కోరిక మేరకు సమస్యలను పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు.



మాట్లాడుతున్న ప్రశాంత్‌రెడ్డి

ఎంపీ కేఆర్ సురేశ్‌రెడ్డి మాట్లాడుతూ...

ప్రజలకు కావాల్సిన ఎంత పెద్ద పని అయినా సరే చేసే పెట్టే సత్తా ప్రశాంత్ రెడ్డికి ఉందన్నారు. ఈ మధ్య హైదరాబాద్ వచ్చిన మాజీ హెూం మంత్రి చిదంబరం ఉద్యమ సమయంలో తెలంగాణ ఏర్పాటుపై కాంగ్రెస్ పార్టీ యూ టర్న్ తీసుకోవడం వల్ల ఎందరో విద్యార్థులు, యువకులు బలిదానాలు చేసుకోవాల్సి వచ్చినందుకు క్షమాపణ చెప్పారని గుర్తు చేశారు. కోన సముందర్‌లో మాదిగ దండోరా యువత సభ్యులు ఘన స్వాగతం పలికారు. మహిళలు బోనాలతో తరలి వచ్చి మంత్రి ఘనంగా స్వాగతం పలికారు.

పథకాలద్వారా పేదల జీవితాల్లో వెలుగు నింపుతాం

- నిజామాబాద్ కాంగ్రెస్ అర్బన్ ఎమ్మెల్యే అభ్యర్థి
- నాయి బ్రాహ్మణ సంఘంలో ఆత్మీయ సమ్మేళనం

నవతెలంగాణ-కంఠేశ్వర్

నిజామాబాద్ పట్టణం లోని వర్ని రోడ్ సాయినగర్ నాయి బ్రాహ్మణ సంఘంలో ఆత్మీయ సమ్మేళనం నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే అభ్యర్థి మొహమ్మద్ అలి షబ్బీర్ మంగళవారం నిర్వహిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నాయి బ్రాహ్మణులకు న్యాయం చేస్తానని నట్టేట ముంచిన కేసీఆర్ ప్రభుత్వం గురించి వివరించారు. మీ దుకాణ సముదాయాలకు ఉచితంగా కరెంటు ఇస్తానని మీకు ఆర్థికంగా సహాయం చేసి ఆదుకుంటానని మాట తప్పి బిసి బందు ఇస్తానని దుకాణాలు బందు చేసుకునే పరిస్థితి తీసుకొచ్చాడని అన్నారు. కార్పొరేట్ సంస్థల నుండి కులవృత్తికి ముప్పు ఏర్పడిందని, కార్పొరేట్ సంస్థలతో కుమ్మక్కై పేదల కడుపు కొట్టే ప్రయత్నం చేస్తున్నాడని తెలిపారు. డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇవ్వలేదని, బీసీ బందులో 30శాం కమిషన్ అది కూడా వారి కార్యకర్తలకు మాత్రమే ఇచ్చారని, కాంగ్రెస్ ప్రభుత్వం వస్తుంది మీ అందరిని ఆదుకుంటుందని అన్నారు. సోనియాగాంధీ ప్రకటించిన ఆరు పథకాలను అధికారంలోకి వచ్చిన మూడు నెలల్లో అమలు చేస్తామని అన్నారు. ప్రతి ఇంటికి 200 యూనిట్లు కరెంటు ఫ్రీ, ఇంట్లో అర్హులైన వారందరికీ పెన్షన్లు, పెళ్లయిన ఆడపడుచులకు 2500 చేయూత, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్, మరెన్నో పథకాల ద్వారా పేదల జీవితాల్లో వెలుగు నింపుతామని తెలిపారు.



మాట్లాడుతున షబ్బీర్ అలీ

సంక్షేమ పథకాలను ఇచ్చిన ఘనత బీఆర్ఎస్ పార్టీదే

- కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే భూముల ధరలు గణనీయంగా తగ్గుతాయి
- బోధన్ నియోజకవర్గం బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి షకీల్ ఆమేర్

నవతెలంగాణ-రెంజల్

సంక్షేమ పథకాలను ఇచ్చిన ఘనత బీఆర్ఎస్ పార్టీదేనని, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే భూముల ధరలు గణనీయంగా తగ్గుతాయని బోధన్ నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి షకీల్ ఆమేర్ అన్నారు. మంగళవారం రెంజల్ మండలంలోనిదూపల్లి, కళ్యాపూర్, రెంజల్, బోర్గం, తాడు బిలోలి, నీలా గ్రామాలలో పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు వృద్ధాప్య పింఛన్లు 200 మాత్రమే ఇచ్చిందని, బీఆర్ఎస్ పార్టీ వచ్చిన తర్వాత 2016కు పెంచిందని అన్నారు. ఒక్కొక్క గ్రామానికి కోట్ల రూపాయలతో అభివృద్ధి పనులను చేపట్టామని, తిరిగి బీఆర్ఎస్ పార్టీని గెలిపించినట్లయితే ప్రతి గ్రామంలో రెండు పడకల గదులతో పాటు, 400 కి సిలిండర్, సౌభాగ్య లక్ష్మి 3000, అన్నపూర్ణ పథకం కింద సన్న బియ్యం పంపిణీ, ఆసరా పెన్షన్లు 5016 రూపాయలు, కేసీఆర్ బీమా ఐదు లక్షల రూపాయలు, కేసీఆర్ ఆరోగ్య రక్ష 15 లక్షల రూపాయల వరకు ఇస్తారని తెలిపారు. నేడు కోటి రూపాయలు ఉన్న భూములు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే 10 లక్షలకు పడిపోతుందని ఆయన స్పష్టం చేశారు. ఈనెల 30న జరిగే ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటు వేసి అఖండ మెజారిటీతో గెలుపొందించాలని ఆయన కోరారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు శేషు గారి భూమారెడ్డి, రఫిక్, సర్పంచ్ల ఫోరం మండల అధ్యక్షులు ఎమ్మెస్ రమేష్ కుమార్, కళ్యాపూర్ సర్పంచ్ కాశం నిరంజన్ సాయిలు, రెంజల్ గ్రామ అధ్యక్షులు టి అంజయ్య, బోర్గం సర్పంచ్ పార్దవాని సాయి రెడ్డి, గ్రామ కమిటీ అధ్యక్షులు లక్ష్మణ్, తాడిబిలోలి సర్పంచ్ సునీత నరసయ్య, నీల సర్పంచ్ లలిత రాఘవేందర్, గ్రామ కమిటీ అధ్యక్షులు రాఘవాచారి, మండల ప్రధాన కార్యదర్శి ఆసాని అనిల్, సాటాపూర్ సర్పంచ్ వికార్ పాషా, తదితరులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న షకీల్ ఆమేర్

బాగేపల్లిలో గడపగడపకు కాంగ్రెస్ ప్రచారం

నవతెలంగాణ-రెంజల్

రెంజల్ మండలం బాగేపల్లి గ్రామంలో కిసాన్ సెల్ మండల అధ్యక్షులు సురేందర్ గౌడ్ ఆధ్వర్యంలో మంగళవారం ప్రచారం నిర్వహించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే ఆరు గ్యారెంటీ పథకాలను అందించడం జరుగుతుందని పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పి సుదర్శన్ రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. గృహ జ్యోతి పథకం కింద ప్రతి కుటుంబానికి రెండు యూనిట్లు ఉచిత విద్యుత్తు, ఎకరాలంలో రెండు లక్షల రైతుల రుణమాఫీ, వందల రూపాయలకే గ్యాస్ సిలిండర్, నిరుద్యోగ యువకులకు ప్రతినెల 4000 రూపాయలను అందజేయడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో ప్రవీణ్ గౌడ్, మహేష్ పాల్గొన్నారు

ప్రశాంత్ రెడ్డికి మద్దతుగా ఏకగ్రీవ తీర్మానం

నవతెలంగాణ-ఏర్గట్ల

మండలకేంద్రానికి చెందిన విశ్వబ్రాహ్మణ సంఘానికి చెందిన 63 మంది సంఘ సభ్యులు మంత్రి ప్రశాంత్ రెడ్డి గెలుపు కోసం ఆయనకు మద్దతుగా ఏకగ్రీవ తీర్మానాన్ని చేసి తీర్మాన పత్రాన్ని స్థానిక బీఆర్ఎస్ పార్టీ ప్రజాప్రతినిధులకు అందజేశారు. కార్యక్రమంలో ఎంపీపీ ఉపేందర్ రెడ్డి, జడ్పీటీసీ గుల్లే రాజేశ్వర్, సర్పంచ్ గుల్లే లావణ్య గంగాధర్, ఎంపీటీసీ జక్కని మధుసూధన్, పీఏసీఎస్ అధ్యక్షులు బర్మ చిన్న నర్సయ్య,బీఆర్ఎస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షులు తుపాకుల శ్రీనివాస్ గౌడ్,విశ్వ బ్రాహ్మణ సంఘం మండలాధ్యక్షులు వడ్ల గంగాధర్,సంఘ అధ్యక్షులు రాజారపు నరేష్, సంఘ సభ్యులు పాల్గొన్నారు.

నీళ్లు, నిధులు, నియామకాలు ఏమయ్యాయి : సీపీఐ

నవతెలంగాణ-ఆర్మూర్

నీళ్లు, నిధులు, నియమకాలు ఏమయ్యాయని, నియోజకవర్గ ప్రజలు పనులు చేసే అభ్యర్థికి ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించా లని భారత కమ్యూనిస్టు పార్టీ సీపీఐ జిల్లా నాయకులు ఆరెపెల్లి సాయిలు అన్నారు. మంగళవారం పట్టణంలో సీపీఐ పార్టీ శాఖ సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రజలు బీఆర్ ఎస్ పార్టీకి రెండు సార్లు అధికారం కట్టబెడితే నీళ్లు, నిధులు, నియామకాలు అంటూ మాయమాటలు చెప్పి రాష్ట్రాన్ని భ్రష్టు పట్టిస్తు అప్పుల కుప్పలుగా రాష్ట్రాన్ని తయారు చేశారని, కమిషన్ల కోసం నీళ్ల పేరుతో కాళేశ్వరం ప్రాజెక్ట్ ఆంధ్ర కాంట్రాక్టర్లకు అప్పజెప్పి నాసిరకం పనులు చేసి చేతులు దులుపుకున్నారని అన్నారు. లక్ష ఇరవై వేల కోట్ల రూపాయల ప్రజా ధనాన్ని వృధా చేసి మరోసారి తెలంగాణ ఓటర్లను మోసం చేయాలని చూస్తున్నారని తెలిపారు. ఇప్పటికే ఐదు లక్షల కోట్ల రూపాయల అప్పులు చేసి రాష్ట్రాన్ని బీఆర్ఎస్ నాయకులు దోచుకుని తింటుంటే కేంద్రంలో ఉన్న బీజేపీ మాత్రం చూసి చూడనట్టుగా వ్యవహరించి ఇప్పుడు బీజేపీ జాతీయ నాయకులు వచ్చి ఏదో చేసినట్టు మాట్లాడడం ప్రజలు గమనిస్తూనే ఉన్నారని అన్నారు. పది సంవత్సరాల నుండి నిరుద్యో యువత ప్రాణాలతో కేసీఆర్ ప్రభుత్వం చెలగాటం ఆడుతూనే మరోసారి బీఆర్ఎస్ పార్టీకి ఓట్లు వేయాలని అడగడానికి సిగ్గుండాలని ఆయన అన్నారు. పదేళ్లుగా ఏ ఒక్క హామీని నెరవేర్చకుండా ఎలా ఓట్లు అడుగుతారని ప్రశ్నించారు. కార్యక్రమంలో మాదిరే లక్ష్మణ్, మౌలన్, బాలయ్య, శ్రీను, రహీం, ఫెరోజ్, శ్రీకాంత్, కిష్టయ్య, మల్లయ్య, తదితరులు పాల్గొన్నారు.

రేవంత్‌రెడ్డి సభను విజయవంతం చేద్దాం

- కాంగ్రెస్ మండల అధ్యక్షులు మొత్కుర్రి నవీన్ గౌడ్

నవతెలంగాణ-డిచ్‌పల్లి

ధర్పల్లి మండల కేంద్రంలోని కాలేజ్ గ్రౌండ్స్ లో బుధవారం నిర్వహించే కాంగ్రెస్ భారీబహిరంగ సభను వేలాదిగా తరలి విజయవంతం చేయాలని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మొత్కురి నవీన్ గౌడ్, డిసిసిబి డైరెక్టర్ కోరట్ పల్లి ఆనంద్, సినియర్ నాయకులు గుట్ట గంగాధర్ అన్నారు.మంగళవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. పదేళ్లుగా రాష్ట్రం అధోగతి పాలైందని, బీఆఆర్ఎస్ ప్రభుత్వానికి రోజులు దగ్గర పడ్డాయని వారన్నారు. నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే అభ్యర్థి, తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం ఏర్పాటు కోసం రెయింబవళ్లు కష్టపడ్డా ఉద్యమ నేత డాక్టర్ భూపతి రెడ్డిని భారీ మెజ్టార్టీతో గెలిపించుకుంటా మని ప్రజలు స్వచ్చందంగా ముందుకు వచ్చి మద్దతు ప్రకటిస్తున్నారని పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ ఒకసారి మాట ఇస్తే ఖచ్చితంగా అమలు చేసి తీరుతుందని అన్నారు. ప్రజల సంక్షేమం కోసం ఆరు గ్యారంటీలను ప్రకటించారని దానిని అమలు చేస్తారని తెలిపారు. బహిరంగ సభకు గ్రామాల్లోని ప్రజలు, యువకులు, మహిళలు స్వచ్చందంగా ముందుకు రావడం హర్ష నీయమని, రూరల్ నియోజకవర్గంలో ఈసారి కాంగ్రెస్ జెండా ఎగురవేస్తామని అన్నారు.

బీఆర్ఎస్‌లో చేరికలు



నవతెలంగాణ కంఠేశ్వర్

బీఆర్ఎస్ పార్టీ నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే అభ్యర్థి గణేష్ బిగాల సమక్షంలో నిజామాబాద్ గూడ్స్ యూనియన్ అధ్యక్షులు మోయిన్ సభ్యులు మంగళవారం చేరారు. కార్యక్రమంలో బి.ఆర్.ఎస్ నాయకులు సూదం రవి చందర్, దండు శేఖర్, సిర్ప రాజు తదితరులు పాల్గొన్నారు.

ఎంపీ బీబీపాటిల్‌కు సన్మానం

నవతెలంగాణ-బోధన్

బోధన్ యోజకవర్గం బోధన్, సాలూర మండలాల్లోని హంగార్గ, చిన్న మావంది, సాలూర, హున్సా, కల్దుర్కి గ్రామాల్లో బోధన్ ఎమ్మెల్యేగా బీఆర్ఎస్ అభ్యర్థి షకీల్ ఆమేర్‌ను గెలిపించాలని కోరుతూ మంగళవారం జహీరాబాద్ ఎంపీ బీబీపాటిల్ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగ నాయకులు ఎంపీ బీబీపాటిల్‌కు ఘనంగా సన్మానించారు. సాలూర మండల కేంద్రంలో ప్రచారం నిర్వహించిన అనంతరం బోధన్ ఎంపీపీ బుద్దె సావిత్రి రాజేశ్వర్ ఆధ్వర్యంలో ఆయనను ఘనంగా సన్మానించారు. ర్యక్రమంలో డీసీసీబి డైరెక్టర్ లు గిర్దవర్. గంగారెడ్డి, జి. శరత్, మార్కెట్ కమిటీ చైర్మన్ వీఆర్ దేశాయ్, ఏఎంసీ వైస్ చైర్మెన్ సాలూర షకీల్, సర్పంచ్ లు నానా పటేల్, శ్యామ్ రావు, రావుట గంగాధర్, నాగయ్య, ఎంపీటీసీ లు కండెల. సవిత, శివకుమార్, గంగాధర్, సాలూర మండల పార్టీ అధ్యక్షులు నర్సయ్య, నాగరాజు, శివకాంత్, డిస్కో సాయిలు పాల్గొన్నారు.



అభివృద్ధి, సంక్షేమానికి పట్టం కట్టండి

- ఆర్మూర్ ఎమ్మెల్యే ఆశన్నగారి జీవన్ రెడ్డి

నవతెలంగాణ ఆర్మూర్

పట్టణంలో(గోల్ బంగ్లా) 32,33,35, 36 వార్డుల్లో మంగళవారం రాత్రి ప్రజా ఆశీర్వాద సభ నిర్వహించినారు. ఈసందర్భంగా జీవన్‌రెడ్డి మాట్లాడుతూ.. నియోజకవర్గం ప్రజలు కలలో కూడా చూడని అభివృద్ధిని ఈ పదేళ్లలో చూశారని, ప్రజలు అసాధ్యమనుకున్నవి సుసాధ్యం చేసి చూపించానని అన్నారు. రెవెన్యూ డివిజన్, ఆర్మూర్‌కు వందపడకల ఆసుపత్రి , 11 బైపాస్ రోడ్లు, సిద్ధులగుట్ట కు రూ.20 కోట్లతో ఘాట్ రోడ్డు, ఉమ్మెడ- పంచగూడ బ్రిడ్జ్ , అర్బన్ పార్క్, ఆర్మూర్ అంబేద్కర్ చౌరస్తా సుందరీకరణ వంటి ఎన్నో చేపట్టామన్నారు. మళ్లీ దీవించండి. మళ్లీ బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఆసరా పెన్షన్లు రూ.5 వేలకు, వికలాంగుల పెన్షన్లు రూ.6వేలకు, రైతు బంధు నిధులు ఎకరాకు రూ.10వేల నుంచి రూ.16వేలకు పెరుగుతాయి. సౌభాగ్య లక్ష్మి పథకం ద్వారా మహిళలకు నెలకు రూ. 3వేలు, రూ.400కే వంట గ్యాస్ సిలిండర్ అందిస్తామన్నారు. రూ.5లక్షల చొప్పున ఇంటింటికి బీమా కేసీఆర్ ధీమా పథకం అమలు కానుందని తెలిపారు. ప్రగతి నిరోధకులైన కాంగ్రెస్, బీజేపీ అరాచక శక్తులను ప్రజలు ఓటు ఆయుధంతో తరిమికొట్టాలని, నియోజకవర్గ అభివృద్ధి ముందుకు సాగడం కోసం నన్ను మళ్లీ గెలిపించంచాలని జీవన్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. ార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ పండిత్ వినీత పవన్, సంజయ్ సింగ్ బబ్లు ,కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు..


మాట్లాడుతున్న జీవన్‌రెడ్డి

ఈసారి బాజిరెడ్డి గెలుపు తథ్యం

- ఐడిసిఎంఎస్ చైర్మన్ సాంబార్ మోహన్

నవతెలంగాణ-డిచ్‌పల్లి

రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజలను దృష్టిలో ఉంచుకుని వారందరి మేలు కోరేది ఒక బీఆర్ఎస్ పార్టీ మాత్రమే నని, నిజామాబాద్ రూరల్ బీఆర్ఎస్ రూరల్ ఎమ్మెల్యే అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్‌కు మద్దతుగా బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులతో కలిసి ఇందల్ వాయి మండలంలోని నల్లవెల్లి గ్రామంలో ఐడిసిఎంఎస్ చైర్మన్ సాంబార్ మోహన్, ఎంపీపీ భాదవత్ రమేష్ నాయక్, మండల బీఆర్ఎస్ అధ్యక్షులు చిలువేరి దాస్ ఆధ్వర్యంలో మంగళవారం రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను, ఈసారి నూతనంగా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ప్రవేశ పెట్టే పథకాలను ప్రజలకు వివరించారు. పేదలకు 4వందలకే గ్యాస్ సిలిండర్, పేద లను దృష్టి లో పెట్టుకొని సంక్షేమ పథకాలను మెనిఫెస్టోలో ప్రకటించినట్లు వివరించారు.ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ గత పదేళ్లుగా రూరల్ నియోజకవర్గ అభివృద్ధికి శాయశక్తులా కృషి చేస్తున్నారని తెలిపారు. కారు గుర్తుకే ఓటు వేసి రూరల్ అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్ ను భారీ మెజ్టార్టీతో గెలి పించాలని వారు కోరారు. ఏ గ్రామం చూసిన కోట్ల రూపాయల మేర పనులను చేయించారని కొన్ని ఏళ్ల పాటు పాలించిన పార్టీలు ప్రజల సంక్షేమంను, గ్రామ అభివృద్ధి కి ఎలాంటి నిదులు ఇవ్వలేని పరిస్థితుల్లో ఉండేదని మోహన్ తెలిపారు. ఇతర పార్టీల నాయకులు చేప్పే మాటలు విని మోసపోవద్దని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ భూసని అంజయ్య, సర్పంచ్ విజయ లక్ష్మి లక్ష్మారెడ్డి, శ్రీనివాస్ , మాజీ సర్పంచ్ శ్యాంసుందర్ గౌడ్, మహేష్, సాంబార్ విరల్, సీనియర్ నాయకులు అరటి రఘు, నాయకులు, కార్యకర్తలు, మహిళలు పాల్గొన్నారు.


ప్రచారంలో మాట్లాడుతున్న సాంబార్ మోహన్

రుణమాఫీ ఆపింది కాంగ్రెస్ పార్టీ

- ఎమ్మెల్యే జాజాల సురేందర్

నవతెలంగాణ-లింగంపేట్

రైతులకు రుణమాఫీ ఆపింది కాంగ్రెస్ పార్టీ అని త్వరలో జరగనున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ప్రజలు తగిన గుణపాఠం చెప్పాలని ఎల్లారెడ్డి ఎమ్మెల్యే జాజాల సురేందర్ రైతులకు పిలుపునిచ్చారు. మంగళవారం లింగంపేట మండలంలోని మోతే, గాంధీనగర్, బురిగిద్ద, ఎల్లారం, ముస్తాపూర్, కొయ్య గుండు తండా, ఒంటరి పల్లి తండా, ఒంటరిపల్లి, సురాయపల్లి, కోమటిపల్లి, పోతాయిపల్లి, కన్నాపూర్, పోల్కంపేట్ బోనాల్, మేంగారం, భయంపల్లి, బాణాపురంతో పాటు తదితర గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కాంగ్రెస్



ప్రచారంలో మాట్లాడుతున్న జాజాల సురేందర్

పార్టీ నాయకులు ఓడిపోతామని భయంతో బిఆర్ఎస్ కార్యకర్తలపై దాడులు చేస్తున్నారని ఆయన మండిపడ్డారు. గండిపేట్ గ్రామంలో బిఆర్ఎస్ కార్యకర్తలపై కాంగ్రెస్ నాయకులు దాడి చేయడం సిగ్గుచేటు అని అన్నారు. ఇలాంటి సంఘటనలు పురాతమైతే సహించేది లేదన్నారు దాడిని తీవ్రంగా ఖండించారు. కామారెడ్డి జిల్లాల్లోని నాలుగు నియోజకవర్గాల్లో కాంగ్రెస్ పార్టీ స్థానికులను కాకుండా వేరే వారికి టికెట్ ఇచ్చిందని, కానీ ఎల్లారెడ్డి ప్రజల స్థానికులకే పట్టం కడతారని అన్నారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే జనార్ధన్ గౌడ్, జిల్లా గ్రంధాలయ మాజీ చైర్మన్ సంపత్ గౌడ్, ఎల్లారెడ్డి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఒంటరి సిద్ధారెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ప్రతాప్ రెడ్డి, నల్లమడుగు సింగిల్ విండో చైర్మన్ రమేష్, లింగంపేట్ సింగిల్ విండో చైర్మన్ దేవేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

33 వార్డులో బీఆర్ఎస్ ఎన్నికల ప్రచారం



ప్రచారం చేస్తున్న నాయకులు

నవతెలంగాణ-కామారెడ్డి

ఎన్నికల ప్రచారంలో భాగంగా మంగళవారం 33వ వార్డ్ లో బిఆర్ఎస్ నాయకులు గడపగడపకు తిరుగుతూ కెసిఆర్ చేసిన అభివృద్ధిని, సామాన్యులకు అందించిన పథకాలను వివరించారు. కామారెడ్డి అభివృద్ధి దిశగా మారి తెలంగాణ రాష్ట్రంలోనే కామారెడ్డి జిల్లా మొట్టమొదటి స్థానంలో ఉంటుందని చెబుతూ కెసిఆర్‌కు ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ ప్రచారంలో కామారెడ్డి జిల్లా గ్రంథాలయ అధ్యక్షులు పున్న రాజేశ్వర్, రాష్ట్ర బీఆర్ఎస్ సీనియర్ నాయకులు నిట్టు వేణుగోపాలరావు, కామారెడ్డి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కుంభాల రవి యాదవ్, బోరెడ్డి శివారెడ్డి, యాదగిరి, రాజన్న, జైహింద్ గౌడ్, భట్టు సుశీల్, బి ఆర్ ఎస్ నాయకులు పాల్గొన్నారు.

నేను లోకల్..

- ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటా
- ఎమ్మెల్యే హన్మంత్ షిండే

నవతెలంగాణ-నిజాంసాగర్

మండల కేంద్రంలోని మూడో విడత ప్రచారంలో భాగంగా మల్లూర్, వడ్డేపల్లి, మాగి, నిజాంసాగర్, సుల్తాన్ నగర్‌లో ఎమ్మెల్యే హన్మంత్‌షిండే ప్రచారం నిర్వహించారు. తన హయాంలో ఎంతో అభివృద్ధి చేశానని అన్నారు. రైతులందరికీ రైతుబంధు వర్తింప చేశానని అలాగే అకాల మరణంతో మరణించిన రైతులందరికీ ఐదు లక్షల రూపాయల రైతు బీమా అందించామని తెలిపారు. ఇన్ని రోజులు కేవలం పొలం పట్ట ఉన్నవాళ్లకే ఐదు లక్షలు అందజేశామని కానీ ఇప్పుడు ఏ ఒక్క సాధారణ మానవుడు మరణించిన ఐదు లక్షలు అధికారంలోకి రాగానే కేసీఆర్ బీమా ద్వారా అందిస్తామని ఆయన హామీ ఇచ్చారు. దానితోపాటు నాగమడుగు లిఫ్ట్ ఇరిగేషన్ ద్వారా నిజాంసాగర్ మండలంలోని అన్ని గ్రామాలకు తాగునీరు తెచ్చి మీ రుణం తీర్చుకుంటానని అన్నారు. నేను లోకల్ మీ బిడ్డను. కాంగ్రెస్ వాళ్ల అభ్యర్థిని సంగారెడ్డి నుండి తీసుకొచ్చారు. బీజేపీ వాళ్ల అభ్యర్థిని నిజామాబాద్ నుండి తీసుకొని వచ్చారు. నేను ఇక్కడే పుట్టాను చస్తే కట్టే కలేది కూడా ఇక్కడే. నేను అన్ని వేళలో మీకూ అందుబాటులో ఉంటాను అని ఆయన అన్నారు. కార్యక్రమంలో మాజీ జిల్లా జడ్పీ చైర్మన్ దపెధర్ రాజు, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు దుర్గారెడ్డి, సర్పంచుల ఫోరం అధ్యక్షులు రమేష్‌గౌడ్, మండల యూత్ అధ్యక్షులు నాగరాజు, వైస్ ఎంపీపీ మనోహర్, బాబుసెట్ వివిధ గ్రామాల సర్పంచులు ఎంపిటిసిలు కార్యకర్తలు భారీగా తరలివచ్చారు.



ప్రచారంలో మాట్లాడుతున్న హన్మంత్‌షిండే

సమర్థవంతంగా ఎన్నికలు నిర్వహించాలి

నవతెలంగాణ-నసురుల్లాబాద్

ఎన్నికలను సమర్థవంతంగా నిర్వహించేందుకు ఎన్నికల సిబ్బంది కృషి చేయాలని ఎన్నికల ప్రత్యేక అధికారి లలిత్ నారాయణ్ సింగ్ సందు సూచించారు. మంగళవారం బాన్సువాడ డివిజన్ పరిధిలోని ఎస్ ఆర్ ఎన్ కె ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఎన్నికల నిర్వహణపై రిటర్నింగ్ అధికారులు, నియోజకవర్గ స్థాయి మాస్టర్ ట్రైనీలకు, ఏఎల్ఎంటీఎస్ మాస్టర్ ట్రైనీలకు, స్పెషల్ ఆఫీసర్లకు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా ఎన్నికల అధికారి శిక్షణ ఇచ్చారు. ఎన్నికల నిర్వహణలో ఎన్నికల ప్రవర్తనా నియమావళి ప్రకారం తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. నియోజకవర్గాల్లో ప్రొసిడింగ్ అధికారులు, సహాయ ప్రొసిడింగ్ అధికారులు, పోలింగ్ సిబ్బందిని నియమించామన్నారు. పోలింగ్‌కు ముందు రోజు, పోలింగ్ రోజున పీఓ తీసుకోవాల్సిన జాగ్రత్తలు, ఎన్నికల నియమావళి ప్రకారం అనుసరించాల్సిన అంశాల గురించి క్షుణ్ణంగా వివరించారు. తప్పని సరిగా తీసుకొని పోవాల్సిన సంబంధిత మెటీరియల్‌ను డిస్ట్రిబ్యూషన్ సెంటర్ ద్వారా తీసుకొని.. వాటిని పరిశీలన చేసుకునే పద్ధతులు, పలు అంశాలపై అధికారులకు అవగాహన కల్పించారు. తీసుకున్న ఎన్నికల పరికరాలు నేరుగా పోలింగ్ కేంద్రాలకు తీసుకువెళ్లాలని తెలిపారు. వీరి వెంట బాన్సువాడ ఆర్డీఓ భుజంగారావు, తహశీల్దార్ వరప్రసాద్ ఎన్నికల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న లలిత్ నారాయణ్ సింగ్

డ్రోన్‌తో రసాయన మందు పిచికారి



డ్రోన్ ద్వారా రసాయన మందు పిచుకారి

నవతెలంగాణ-జుక్కల్

మండలంలోని నాగల్‌గావ్ గ్రామంలో సర్పంచ్ కపిల్ పటేల్ వ్యవసాయ పంట పొలంలో డ్రోన్‌తో రసాయన ఎరువులను పిచకారి చేశారు. మంగళవారం గ్రామంలోని పలువురు రైతులకు ప్రాక్టికల్‌గా పంటలకు డ్రోన్‌తో పిచకారి చేసే విదానాన్ని అవగాహన చేశారు. రోజుకు పది ఎకరాల వరకు మందు పిచకారీ చేయవచ్చని తెలిపారు. నూతన యాంత్రీకరణలో భాగంగా తక్కువ కూలీ ఖర్చుతో ఎక్కువగా రైతులకు లాభం చేకుర్చే విధంగా చినుకువర్షం మాదిరిగా రసాయన ఎరువుల పిచకారీతో పంటలకు తగిన మోతాదులో మందు వెదజల్లడం వలన పంట దిగుబడి పెరుగుతుందని తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్‌తో పాటు రైతులు పాల్గొన్నారు.

ఏకతాటిపై ఉంటేనే రాణించగలం

- బీఎల్ఎఫ్ ఆధ్వర్యంలో పద్మాశాలీల ఆత్మీయసమ్మేళనం

నవతెలంగాణ కామారెడ్డి

పద్మశాలీలను ఏ రాజకీయ పార్టీలు గుర్తించలేదని కానీ బిఎల్ఎఫ్ పార్టీ మాత్రమే గుర్తించి తనకు కామారెడ్డి నియోజకవర్గం నుండి ఎమ్మెల్యే టికెట్ ఇచ్చిందని పద్మశాలి లందరూ కలిసి గెలిపించుకోవాల్సిన అవసరం ఉందని ఆ పార్టీ అభ్యర్థి సిరిగాద సిద్ది రాములు తెలిపారు. ఇప్పుడిప్పుడే పద్మశాలీల్లో రాజకీయ చైతన్యం వస్తున్నందున అందరం ఏకతాటిపైకి వచ్చి మన వ్యక్తిని గెలిపించుకోవాలని కులస్తులకు సూచించారు. కామారెడ్డి జిల్లా కేంద్రంలోని బిఎల్ఎఫ్ ఎన్నికల కార్యాలయంలో మంగళవారం పద్మశాలి కులస్తుల ఆత్మీయ సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సిద్దిరాములు మాట్లాడుతూ ఎన్నికలలో బిఎల్ఎఫ్ పార్టీకి ఎన్నికల కమిషన్ కత్తెర గుర్తును కేటాయించిందని కత్తెర గుర్తుకు ఓటు వేసి గెలిపించాలన్నారు.



మాట్లాడుతున్న సిద్ది రాములు

గ్రామాల్లో బీఆర్ఎస్ ప్రచారం

నవతెలంగాణ-జుక్కల్

మండలంలోని ఖండేబల్లూలో బీఆర్ఎస్ నాయకుడు షేక్ రఫి, హన్మారెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఎమ్మెలే హన్మంత్ షిండే గేలుపు ఎప్పుడో ఖాయం అయిందని అన్నారు. లింగంపల్లి, సావర్ గావ్, సావర్ గావ్ తాండా, డోన్గాం, బాబల్ గావ్, జుక్కల్, లలో పర్యటించి ఇంటింటికి తిరుగుతు సంక్షేమ పథకాలు అందుతున్నాయా లేదా అడిగి తెలుసుకొన్నారు. ఎమ్మెలే హన్మంత్ షిండే మండలాన్ని అభివృద్ధి చేశారని, రోడ్లు బాగుచేసి, అన్ని సంక్షేమ పథకాలు అమలు అవుతాయని కొసాగుతాయని ఎమ్మెలే హన్మంత్ షిండేను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు.

అంగన్‌వాడీలో హెచ్ఐవీ టెస్ట్



హెచ్ఐవీ టెస్టులు నిర్వహిస్తున్న వైద్యులు

నవతెలంగాణ-పిట్లం

మండలంలోని అన్నారం గ్రామ అంగన్‌వాడీ పాఠశాలలో ఎన్జీవో సేవా సంఘం ఆధ్వర్యంలో ఎయిడ్స్ నివారణపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్జీవో సేవా సంఘం బాధ్యులు రోజా, పరమేశ్వరి, నజియా ఆధ్వర్యంలో తల్లులకు, యువకులకు హెచ్ఐవి రక్త పరీక్షలు నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ రక్త మార్పిడి , ఆస్పత్రులలో ఒకరికి వాడిన ఇంజక్షన్ మరొకరికి వాడరాదని , యువకులు సెలూన్ షాప్ లో ఒకరికి వాడిన బ్లేడు మరొకరికి వాడకుండా జాగ్రత్త లు తీసుకోవాలని వారు సూచించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్ అనురాధ , ఆశా వర్కర్ సత్యవతి , గర్భిణీలు , బాలింతలు తదితరులు పాల్గొన్నారు.

కేసీఆర్, రేవంత్ తోడు దొంగలు

- ఎంపీ ధర్మపురి అర్వింద్

నవతెలంగాణ-బోధన్



సీఎం కేసీఆర్, కాంగ్రెస్ పార్టీ పీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి ఇద్దరు తోడుదొంగలేనని ఎంపీ ధర్మపురి అర్వింద్ అన్నారు. మంగళవారం బోధన్ పట్టణంలో మాట్లాడారు. సీఎం కేసీఆర్ కంటే భూముల అమ్ముకునే పెద్ద దోపిడిదారుడు రేవంత్ అని ఆరోపించారు. బీసీలక అగౌరవపరిచి అణగదొక్కిన పార్టీ కాంగ్రెస్ అని దానిని భూస్థాపితం చేయాలని పిలుపునిచ్చారు. పసుపు బోర్డు సాధించినట్లే బోధన్ నిజాం షుగర్ ఫ్యాక్టరిని తెరిపించే బాధ్యత కేంద్ర ప్రభుత్వానిదేనని అన్నారు. సభలో బీజేపీ అభ్యర్థి మోహన్ రెడ్డి, రాష్ట్ర నాయకులు మేడపాటి ప్రకాశ్ రెడ్డి, నర్సింహరెడ్డి, అడ్లూరి శ్రీనివాస్, సుధాకర్ చారి, బాలరాజ్, కూరెళ్ల శ్రీధర్ వివిధ మండలాల నాయకులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ నుంచి బీఆర్ఎస్‌లోకి చేరికలు



ఎంపీపీ ప్రతాప్‌రెడ్డి సమక్ష్యంలో పలురువు చేరిక

నవతెలంగాణ-పెద్దకొడప్‌గల్

మండల కేంద్రనికి చెందిన వారు సుమారు 50 కుటుంబాలు కాంగ్రెస్ పార్టీ నుండి బిఆర్ఎస్ పార్టీ లోకి ఎంపీపీ ప్రతాప్ రెడ్డి సమక్షంలో పార్టీలోకి చేరాయి. వీరికి ఎంపీపీ పార్టీ ఖండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ హనుమంత్ రెడ్డి, రైతు సమన్వయ సమితి మండల అధ్యక్షులు గుండె రావు పటేల్, బిచ్కుంద మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కండరావ్ పటేల్, నర్సు పటేల్, రమేష్,ప్రేమ్ సింగ్, బౌసింగ్, బలరాం, సాయిలు,నాయకులు ,కార్యకర్తలు పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌లో పలువురి చేరిక

నవతెలంగాణ-పెద్దకొడప్‌గల్

మండలంలోని జగన్నాథ్ పల్లి,కుబ్యానయక్ తండాకు చెందిన పలువురు కాంగ్రెస్ నాయకులు మండల కేంద్రంలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఎంపీపీ ప్రతాప్ రెడ్డి సమక్షంలో పార్టీలోకి చేరారు. వీరికి ఎంపీపీ పార్టీ ఖండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలను ఆకర్షితులై కాంగ్రెస్ పార్టీను వీడి అధికార పార్టీలోకి చేరినట్టు తెలిపారు. కార్యక్రమంలో తలపుతండా సర్పంచ్ గణపతి, పార్టీ యూత్ మండల ప్రెసిడెంట్ రమేష్, సూరత్రామ్, పార్టీ నాయకులు ,కార్యకర్తలు పాల్గొన్నారు.

అన్ని అంశాలపై
సంపూర్ణ అవగాహన ఏర్పర్చుకోవాలి

- నిజామాబాద్ కలెక్టర్ రాజీవ్‌గాంధీ హనుమంతు
- పీఓ, ఏపీఓల శిక్షణ తరగతులు తనిఖీ

నవతెలంగాణ-ఆర్మూర్

ప్రస్తుత శాసన సభ ఎన్నికలకు సంబంధించి ఈ నెల 30 న చేపట్టనున్న పోలింగ్ ప్రక్రియపై పీఓలు, ఏపీఓలు, ఓపిఓలకు పూర్తి స్థాయిలో అవగాహన కలిగేలా శిక్షణ తరగతుల్లో అన్ని అంశాలను అర్థమయ్యే రీతిలో వివరించాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు మాస్టర్ ట్రైనర్లకు సూచించారు. ఆర్మూర్ శాసనసభా నియోజక వర్గ ప్రిసైడింగ్ అధికారులు, సహాయ ప్రిసైడింగ్ అధికారులకు చేపూర్ వద్ద గల క్షత్రియ ఇంజినీరింగ్ కళాశాలలో నిర్వహిస్తున్న రెండవ విడత శిక్షణ తరగతులను కలెక్టర్ మంగళవారం ఆర్మూర్, బాల్కొండ నియోజకవరాల సాధారణ పరిశీలకులు సుబ్రాచక్రవర్తితో కలిసి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఫెసిలిటేషన్ సెంటర్లు, పీఓలు, ఏపీఓలకు పోస్టల్ బ్యాలెట్ సదుపాయం వినియోగించుకునేందుకు వీలుగా చేసిన ఏర్పాట్లను పరిశీలించారు. గోప్యతను పాటించేలా ఓటింగ్ కంపార్ట్మెంట్ ఏర్పాటు చేశారా.. పోస్టల్ బ్యాలెట్ కోసం అవసరమైన నిర్ణీత ఫారంలు, బ్యాలెట్ పేపర్లు సిద్ధంగా ఉంచారా.. లేదా.. అన్నది క్షుణ్ణంగా



శిక్షణ తరగతులను తనిఖీ చేస్తున్న కలెక్టర్

పరిశీలించారు. హాజరు పట్టికను తనిఖీ చేసి, శిక్షణ తరగతులకు గైర్హాజర్ అయిన పీఓ, ఏపీల నుండి కారణాలు అడిగి తెలుసుకోవాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ప్రతి ఒక్కరు శిక్షణ తరగతులకు హాజరయ్యేలా చూడాలన్నారు. శిక్షణ తరగతులను చక్కగా ఆకళింపు చేసుకుని పోలింగ్ విధులకు సంబంధించిన అన్ని అంశాలపై పరిపూర్ణమైన అవగాహనను ఏర్పర్చుకోవాలని, ఇదివరకు ఎన్నికల విధులు నిర్వర్తించిన వారు సైతం ట్రైనింగ్ క్లాసులను తేలికగా తీసుకోకుండా ఎన్నికల సంఘం మార్గదర్శకాలు, నిబంధనల గురించి స్పష్టంగా తెలుసుకోవాలని హితవు పలికారు. కలెక్టర్ వెంట ఆర్మూర్ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి వినోద్ కుమార్, స్థానిక అధికారులు ఉన్నారు.

మంచిప్ప అంశంపై రాజకీయం చేస్తున్నారు..

- ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్

నవతెలంగాణ-మోపాల్



ప్రచారంలో మాట్లాడుతున్న బాజిరెడ్డి

మండలంలోని బాడ్సి, నర్సింగ్ పల్లీ, మంచిప్ప, కాస్ బాగ్ తాండ, తదితర గ్రామాలలో రూరల్ నియోజకవర్గ బారాస పార్టీ అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్ విస్తృత ప్రచారం నిర్వహించారు. అడుగడుగున ప్రజలు బ్రహ్మరథం పట్టారు. మంచిప్ప గ్రామంలో కొందరు నాయకులు అడ్డుపడతారని ముందస్తుగా పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు. అవాంఛనీయ ఘటనలు జరగలేదు. మంచిప్ప గ్రామంలోనే ప్రజలు ఆయనకు స్వాగతం పలుకుతూ హారతులు పట్టారు. ఈ సందర్భంగా బాజిరెడ్డి మాట్లాడుతూ మంచిప్పలో రైతు వేదికను ఏర్పాటు చేయడం జరిగిందని, డ్రైనేజీలు సిసి రోడ్లు మంజూరు చేయడం, గ్రామ అభివృద్ధికి అనేక నిధులతో పాటు పింఛన్లు కూడా పెద్ద మొత్తంలో ఇవ్వడం జరిగిందని అన్నారు. కొందరు నాయకులు స్వార్థ ప్రయోజనాల కోసం వారిని రెచ్చగొట్టే విధంగా చేస్తున్నారని అన్నారు. ఈసమయంలో కొందరు యువత ప్లకార్డులు పట్టుకొని బాజిరెడ్డి డౌన్ డౌన్ అని నినాదాలు చేశారు. ఒక ప్రాజెక్టు కట్టడం వల్ల 200 ఎకరాలు పోతుంది కానీ దాదాపు 12వేల ఎకరాలకి సాగు తాగునీరు అందుతుందని అన్నారు. భూములు కోల్పోయే రైతులకు రెట్టింపు ఆర్థిక సహాయం అందించే విధంగా చూస్తామని డిచ్‌పల్లి సభలో ముఖ్యమంత్రి కూడా హామీ ఇచ్చారని తెలిపారు. ఇక్కడ కొందరు నాయకులు తమపై 100 మంది పోటీ చేస్తామని చెప్పారని, మరి ఎందుకు నామినేషన్ వేయలేదని అన్నారు. మంచిప్పలోనే దాదాపు 5 కుల సంఘాలు ఏకగ్రీవ తీర్మానం చేసి తనకి మద్దతు తెలిపారని అన్నారు. ఈ గ్రామంలో ప్రతిపక్షాలు చేస్తున్న రాజకీయ కుట్ర తప్ప తనపైన వ్యతిరేకత లేదని తెలిపారు. మంచిప్ప అంశాన్ని రాజకీయం చేస్తున్నారని అమాయక ప్రజలను రెచ్చగొట్టి ఓట్లు దండుకునే ప్రయత్నం చేస్తున్నారని బాజిరెడ్డి అన్నారు. నిర్వాహితులకు అండగా ఉంటానని ఆందోళన చెందవద్దని స్పష్టం చేశారు. కచ్చితంగా భూములు కోల్పోయిన ప్రతి రైతుకు న్యాయం జరిగే విధంగా చూస్తానని తెలిపారు. రేవంత్ రెడ్డి నిజామాబాద్ రూరల్ లో ఒక మాట మాట్లాడుతూ కామారెడ్డి లో మరొక మాట మాట్లాడుతూ ప్రజలను మోసం చేస్తున్నాడని అటువంటి నాయకుడునీ నమ్మొద్దని అన్నారు. ప్రజలకు ఎల్లప్పుడూ ఆలోచించే కెసిఆర్ నీ నమ్మాలని మరొక్కసారి ఆయనని ముఖ్యమంత్రి చేసి మన రూరల్ నియోజకవర్గన్ని మరింత అభివద్ధి చేసుకోవాలని ఆయన తెలిపారు.గత ప్రభుత్వాలు రూరల్ నియోజకవర్గాన్ని నిర్లక్ష్యం చేస్తే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వచ్చిన తర్వాత 9 ఏళ్లలో ఎనలేని అభివద్ధి చెందిందని అన్నారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ విజీ గౌడ్ ఎంపీపీ లతా కన్నీరం, జెడ్పిటిసి కమల నరేష్, మోచ్చ శ్రీనివాస్, శ్రీనివాసరావు మంచిప్ప సర్పంచ్ సిద్ధార్థ ముత్యంరెడ్డి, సాయరెడ్డి, పరశురాం, శ్రావణ్, కెంపు భూమయ్య, ఉమాపతి రావు, నిమ్మల మోహన్ రెడ్డి, భూషణ్, రమేష్, జగదీష్, సాయిరాం తదిత ర టిఆర్ఎస్ నాయకులు ప్రజలు పాల్గొన్నారు.

ఇంటింటికీ మద్యం

- పట్టని అధికారులు

నవతెలంగాణ-గాంధారి



గాంధారి మండల కేంద్రంతో పాటు మండలంలోని అన్ని గ్రామాల్లో తండాల్లో అసెంబ్లీ ఎన్నికల పుణ్యమా అని మద్యం ఏరులై పారుతుంది. రాజకీయ పార్టీల నాయకులు వారి ప్రచార అవసరాల కోసం యువతను వ్యవసాయ కూలీలను మద్యం మాంసం డబ్బులు ఎరచూపి ప్రచారానికి, వివిధ పనుల కోసం వాడుకుంటున్నారు. రాత్రి అయితే మద్యం పంపిణీ కోసం విద్యార్థులను సైతం వాడుకుంటున్నారు. రాత్రి అయితే చాలు ప్రతి ఇంటికి మందు పంపిణీ చేస్తున్నారు. మద్యం పంపిణీలో యువత విద్యార్థులు మద్యానికి అలవాటు పడి మద్యం తాగి రోడ్లపై ఊగుతున్నారు. పొద్దంతా ప్రచారం రాత్రంతా మందు పంపిణీ ఇలా మండల కేంద్రంలో గల్లిగల్లిలో మందు పంపిణీ చేస్తున్నారు. ఇంత జరుగుతున్నా.. సంబంధిత అధికార యంత్రాంగం పట్టించుకోవడం లేదని ఆరోపణలు వ్యక్తమవుతున్నాయి.

మా గోడు పట్టించుకోవట్లే..

- ఓట్లు అడగొద్దు : రైతుల వీడియో

నవతెలంగాణ-మద్నూర్

మోగా గ్రామం నుండి మద్నూర్ మండల కేంద్రానికి వెళ్లే రహదారి, అలాగే మోగ గ్రామం నుండి వాడి లింబూర్ గ్రామానికి వెళ్లే రహదారి బాగు చేయాలని ఏండ్లుగా విన్నవిస్తున్నప్పటికీ ఎవరూ పట్టించుకోవట్లేదని డోంగ్లి మండలం మోగా రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. మా గోడు పట్టని వారు ఓట్లు అడిగేందుకు రావొద్దంటూ మంగళవారం సోషల్‌మీడియాలో వీడియో హల్‌చల్ చేసింది. రైతులకు అత్యవసరమైన ఈ రోడ్డును ఇప్పటికీ బాగు చేయలేదని, అధికార పక్షంతో పాటు ప్రతిపక్షాలు సైతం మా గోడును పట్టించుకున్న పాపాన పోలేదని ఆవేదన వ్యక్తం చేశారు.

వర్షాకాలంలో శివారు ప్రాంతానికి వెళ్లాలంటే ఎడ్ల బండ్లు గాని ట్రాక్టర్లు గాని ఏవి కూడా వెళ్లలేని పరిస్థితి అని, ఏండ్లుగా ఇదే దుస్థితి నెలకొందని వాపోయారు. మా సమస్యలు పట్టించుకునే వారికి ఓట్లు వేస్తామని రైతులంతా మూకుమ్మడిగా తీర్మానం చేశారు.



అధ్వాన్న స్థితిలో ఉన్న రోడ్డును చూపిస్తున్న రైతులు

అనుమానిత కేసుల పరిశీలన

- డిపిఎమ్ఓ చందర్

నవతెలంగాణ-రెంజల్

మండలంలోని వీరన్న గుట్ట పిహెచ్‌సీని మంగళవారం డీపీఎంవో చందర్ కుష్టి వ్యాధి నిర్మూనలో భాగంగా అనుమానిత కేసులను పరిశీలించారు. ఈ సందర్భంగా పిహెచ్‌సీ డాక్టర్ వినయ్ కుమార్ మాట్లాడుతూ కుష్టి వ్యాధి శారీర కంగానే కాకుండా మానసికంగా, ఆర్థికపరంగా, సామాజికపరంగా ప్రభావితం చేస్తుందన్నారు. కుష్టు వ్యాధి ముఖ్యంగా శరీరంపై పాలిపోయిన తెలుపు రాగి లేదా ఎరుపు రంగులో స్పర్శ కోల్పోతూ మచ్చలు ఏర్పడతాయని అలాంటి లక్షణాలు కలవారు వెంటనే డాక్టర్ను సంప్రదించితే ఆరు నెలల్లోపు ఈ వ్యాధి నిర్మూలించవచ్చునని వారు పేర్కొన్నారు. కార్యక్రమంలో హెచ్ ఈ ఓ శ్రావణ్ కుమార్, ఆరోగ్య కార్యకర్త విజయ, ఆశలు పాల్గొన్నారు.



రికార్డులను పరిశీలిస్తున్న డిపిఎమ్ఓ చందర్

ఒక్కసారి అవకాశం ఇవ్వండి

నవతెలంగాణ-భీంగల్

కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా బరిలో నిలిచిన ముత్యాల సునీల్ కుమార్ కు ఒక్కసారి ఎమ్మెల్యేగా గెలిపించాలని ఆయన సతీమణి ప్రజలను కోరారు మంగళవారం పట్టణ కేంద్రంలోని మూడు నాలుగు వార్డుల్లో కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి ప్రచారం నిర్వహించారు. ప్రజలకు సేవ చేయాలనే సంకల్పంతో ఎల్లప్పుడూ ప్రజలలో ఉంటూ ఏ ఆపద వచ్చిన ప్రజలకు వెన్నుదన్నుగా ఉంటున్న సునీల్ కుమార్ ను ఎమ్మెల్యేగా గెలిపిస్తే మరింత ప్రజలకు దగ్గర సేవ చేస్తాడని కనుక చేతి గుర్తుకు ఓటు వేసి కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని ప్రజలను కోరారు . ప్రచారంలో మండల కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు



కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ముత్యల సునీల్ కుమార్ సమక్షంలో చేరిన పలువురు

బీఆర్ఎస్ నుండి కాంగ్రెస్ పార్టీలో చేరిక

మండలంలోని ముచ్కూర్ గ్రామానికి చెందిన మాజీ ఎంపీటీసీ మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ పెద్ద కుమారుడు కైరి సాగర్ గౌడ్ మరో 50 మంది కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ముత్యాల సునీల్ కుమార్ సమక్షంలో పార్టీలో చేరారు. వీరికి పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే సమస్యలు పరిష్కారమవుతాయని, కాంగ్రెస్ పార్టీ గెలుపుకు నిరంతరం కృషి చేస్తామని పార్టీలో చేరిన వారు తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు పాల్గొన్నారు.